మనం

వరంగల్ అర్బన్ | వరంగల్ రూరల్ | జనగామ | జయశంకర్ | మహబూబాబాద్

శుక్రవారం | 5 | జనవరి | 2018 | పేజీలు : 16

ఆడపిల్ల పుడితే
అదృష్టంగా భావించాలి

స్పీకర్ మధుసూదనాచారి

- టేకుమట్లలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ
- ఎంపేడు గ్రామంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్లకు శంకుస్థాపన
- పేదవాడి సొంతింటి కల డబుల్ బెడ్‌రూం
- స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి
- శంకుస్థాపనను అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు
- స్పీకర్ హామీతో తప్పుకున్న నాయకులు



2లో



డీజీపీకి స్వాగతం పలుకుతున్న సీపీ సుధీర్‌బాబు

శాంతిభద్రతల పరిరక్షణలో
పోలీసు వ్యవస్థ పటిష్టం

- రాష్ట్రంలో నేరాల శాతం తగ్గింది
- ప్రజలతో స్నేహభావంగా వ్యవహరించాలి
- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు
- వేధింపుల నివారణకు ప్రత్యేక విభాగం
- డీజీపీ మహేందర్‌రెడ్డి

వరంగల్, జనవరి 4,
మనంన్యూస్ (బ్యూరో)

రాష్ట్రవ్యాప్తంగా నేరాల అదుపులో రాష్ట్ర పోలీస్‌వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తోందని, ఇందుకుగాను తెలంగాణ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు, పోలీసులు స్నేహభావంగా మెలిగే విధంగా పోలీసువ్యవస్థ పెంపొందాలని రాష్ట్ర డిజిపి మహేందర్‌రెడ్డి సూచించారు. గురువారం వరంగల్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ సమీక్షా సమావేశానికి నగరానికి వచ్చిన డిజిపికి ముందుగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో మధ్యాహ్నం 2గంటలకు ఐజి నాగిరెడ్డి, సిపి సుధీర్‌బాబు డిజిపికి స్వాగతం పలికారు. అనంతరం వరంగల్ సాంకేతిక విద్యాసంస్థ నిట్‌లో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీస్‌వ్యవస్థ ప్రజలతో మమేకమై శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. రాష్ట్రంలో నేరాల శాతం తగ్గిందని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో థర్డ్‌పార్టీ సెంటర్లను ఏర్పాటు చేసి నిత్యం రాష్ట్ర డిజిపి కార్యాలయానికి అనుసంధానంగా ఉండేలా ఆధుని క పోలీస్‌వ్యవస్థను రూపొందిస్తున్న ట్లు తెలిపారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతిపౌరుడిని మర్యాదపూర్వకంగా గౌరవించాలని సూ చించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు, శాంతిభద్రతల పరిరక్షణకు, మిగతా 2లో..

జోరుగా గిరి గిరి దందా!

- పచ్చని పల్లెల్లో ఫైనాన్సియర్ల పాగా
- మధ్యతరగతి, చిరు వ్యాపారులే లక్ష్యం
- అమాయక ప్రజల దగ్గర అధిక వడ్డీలు వసూలు
- ఛిద్రమవుతున్న చిరు కుటుంబాలు

8లో

ప్రజలే అంతిమ బాసులు



- పోలీసుల పని తీరు బాగుంది
- పోలీసులకు విధుల పై స్పష్టత ఉండాలి
- నూతన ఎస్పీ కార్యలయ స్థలంను పరిశీలించిన డీజీపీ
- ఎస్పీని అభినందించిన డీజీపీ మహేందర్‌రెడ్డి

మనంన్యూస్,మహబూబాబాద్



ఆడపిల్ల పుడితే అదృష్టంగా భావించాలి

టేకుమట్ల,జనవరి04,మనంన్యూస్:ఆడపిల్ల పుడితే అబ్బో అనేది పూర్వ కాలంలో ,అలాంటిది ఈ రోజులలో ఆడపిల్ల పట్టిందంటే అదృష్టంగా భావించాలన్నారు శాసనసభాపతి మదుసూదనాచారి. గురువారం రోజున టేకుమట్ల మండల కేంద్రంలో స్థానికి తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సంపత్ కుమార్ అధ్యక్షతన కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజర య్యారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ కళ్యాణలక్ష్మీ పథకం పేద కుటుంబాలకు వరమని, ముఖ్యమంత్రి కెసిఆర్ ఇంటికి పెద్ద కోడుకులా ఉంటు పెళ్ళికి 75 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నారని అన్నారు. ఆడపిల్ల పుట్టిందంటే భారంగా భావిం చవద్దని, అదృష్టంగా భావించాలన్నారు.19 మంది లబ్దిదారులకు చెక్కులను అందించారు.తదనంతరం ఎంపేడు గ్రామంలో 30 డబు ల్‌బెడ్‌రూం ఇండ్లకు శంకుస్థాపన చేశారు.గ్రామస్తులు ఇంకోక 10 డబుల్‌బెడ్ రూం ఇండ్లు కావాలని విన్నవించుకోగా 10 ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు స్పీకర్ హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతం గురించి నాకు పూర్తి అవగాహన ఉందని, అవగాహన ఉన్న నాయకుడు అబివృద్దిపై దృష్టిపెడతాడని, చిట్యాల, టేకుమట్ల మండలాలు దేవుడిచ్చిన మండలాలు అని, ఈ మండ లాల్లో బంగారం పండే భూములున్నాయన్నారు. పూరేడు గుట్ట వద్ద 1000 కోట్లతో నీటి ప్రాజెక్టును నిర్మించే యోచనలో ఉన్నట్లు,వారం రోజుల్లో బస్ సర్వీస్‌ను నడిపిస్తామని, మారుమూల గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టానని, ఈ ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వమని , ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నన్నారు. శంకుస్థాప నకు ముందు మండల కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపనను అడ్డుకు న్నారు. దళితులు సాగు చేసుకునే భూమిలో ప్రభుత్వ ఇళ్ళు నిర్మిసు న్నారని కాంగ్రెస్ నాయకులు అడ్డుకోగా , ప్రభుత్వ భూమిలోనే ఇండ్లు నిర్మిస్తున్నామని ఎవరికి నష్టం జరగకుండా తహశీల్దార్‌తో రీసర్వే చేపిస్తామని వారికి స్పీకర్ హామీ ఇవ్వడంతో కాంగ్రెస్ నాయ కులు వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిపి బండెల స్వేహలత ,టిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తి సంపత్ ,ఎంపేడు సర్పంచ్ కోలి పాక రాజేశ్వరి రాజయ్య, మండల నాయకులు ఆకునూరి తిరుప తి,సదాకర్ ,క్రమ్రుద్దీన్, వంగ కుమారస్వామి, రాంరెడ్డి, పైడిపల్లి సతీష్, దోడ్డ కోటి, గునిగంటి మహేందర్ , తోట సాగర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కల్వల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో

విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

కేసముద్రం,జనవరి 4,మనంన్యూస్ : తెలంగాణ వికాస సమితి ఆద్వర్యంలో మండలంలోని కల్వల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 100 మంది విద్యార్థులకు గురువారం దుప్పట్లు పంపిణి చేసినట్లు పాఠశాల ఇంచార్జి ప్రధానోపాద్యాయులు యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వికాస సమితి స్టీరింగ్ కమిటి సభ్యులు,రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలోత్ బిక్షపతి నాయక్ మాట్లాడుతూ పాఠశాలలో పని చేస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు బానోత్ జైసింగ్ రాథోడ్ కృషితో దుప్పట్లు పంపిణి చేసేందుకు కల్వల ఉన్నత పాఠశాలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిరుపేద విద్యార్థులు విద్యనభ్యసిస్తుంటారని వారికి సేవ చేయాలనే సంకల్పంతో దుప్పట్లు పంపిణి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వికాస సమితి జిల్లా అధ్యక్షులు తక్కెళ్లపెల్లి ప్రభాకరరావు, వైస్ ఎంపిపి మారగుండ్ల అనంతరాములు, ఉపసర్పంచ్ పెదగాని రవి, ఎస్ఎంసి చైర్మన్ చీకటి సంధ్య,ఎస్ఎండిసి సభ్యులు లింగాల పిచ్చయ్య, కిరణ్ సింగ్,బాలాజి నాయక్,యాకూబ్ నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు పాశికంటి శ్రీనివాస్, పోమాని నాయక్‌తో పాటు పలువురు ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.



శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు వ్యవస్థ పటిష్టం

మొదటిపేజీ తరువాయి

మహిళలపై జరుగుతున్న వేదింపుల నివార ణకు పటిష్టమైన వ్యవస్థను రూపొందిస్తున్నామని, ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మహిళా రక్షణ వ్యవస్థను నెలకొల్పామని, రాష్ట్రంలో ఎక్కడ ఎలాంటి సంఘ టనలు జరగకుండా రాష్ట్రంలోని అన్ని కమిషనరేట్ల పరిధిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియో గించుకుని, నిఘా కెమెరాలను ఏర్పాటు చేసుకుని ఎప్పటికప్పుడు నేరనియంత్రణకు చర్యలు చేపట్టను న్నట్లు ఆయన అన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోలీస్ ఉద్యోగాల భర్తీ కోసం తగు చర్యలు తీసుకో నున్నట్లు, పోలీసుల పదోన్నతుల విషయం కోర్టులో ఉన్నందున వాటిని పరిష్కరించలేకపోతున్నామని, త్వరలోనే ప్రమోషన్ల విషయంలో కూడా చర్యలు చేపడతామని చెప్పారు. రాష్ట్రంలో యువతకు ఉద్యో గావకాశాలు కల్పించేలా పోలీసులు కూడా కోచింగ్ సెంటర్లను నిర్వహించడానికి చర్యలు చేపడుతున్నా రని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర పోలీస్‌వ్యవస్థ దేశానికే ఒక ఆదర్శవంతంగా పనిచేస్తోందని, పోలీసులు శాంతిభ ద్రతల పరిరక్షణతోపాటు ప్రజాసంక్షేమ కార్యక్ర మాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో ఎక్కడా ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా నేరప్రవృత్తి పెరగ కుండా పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐజి నాగిరెడ్డి, నగర పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, ఏసీపీలు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొ న్నారు. అనంతరం 5గంటలకు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చేరుకుని హెలికాప్టర్‌లో హైదరాబాద్‌కు వెళ్లారు. డిజిపి రాక సందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుండి నిట్ కళాశాల వరకు పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

ప్రజలే అంతిమ బాసులు

మహబూబాబాద్, జనవరి 4,మనం న్యూస్ : పోలీసింగ్‌లో ప్రజలను భాగస్వాములు చేయాలని,శాంతి భద్రతలు ఉన్న చోటనే పెట్టు బడులకు అస్కారం ఉంటుందని తద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుగా ఉంటాయని తెలంగాణ రాష్ట్ర డిజిపి మహేందర్‌రెడ్డి అన్నారు. నూతన జిల్లాల పర్యటనలో భాగంగా గురువారం మహ బూబాబాద్ జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి డిజిపికి పుష్ప గుచ్ఛాం అందజేశారు. జిల్లా కేంద్రంలో నూతన భవన నిర్మాణం కోరకై గుమ్ముడురులోని ప్రభు త్వ భూమిని పరిశీలించి నూతన ఎస్పీ కార్యా లయ భవనం నమూనను పరిశీలించి కొన్ని మార్పులను సూచించారు. అనంతరం ప్రస్తుత జిల్లా ఎస్పీ కార్యాలయం సందర్శించారు ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ముందుగా డిజిపి గౌరవవందనం స్వీకరించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని మీటింగ్ హాల్ లో పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన సమా వేశంలో జిల్లా ఎస్పీ ముందుగా 2017 సంవత్స రంలో నిర్వహించిన కార్యక్రమలపై పవర్‌ప్రెసెం టేషన్ ఇచ్చారు. డిజిపి పాల్గొని మాట్లాడుతూ పోలీసులు తమ విధుల పట్ల స్పష్టత ఉండాల న్నారు. సమిష్టి కృషితోనే ముందుకు వెళ్లాలన్నా రు. జిల్లాలో ఒకే విధమైన సేవలు, ఒకే విధమైన పోలీసింగ్ ఉండాలన్నారు. పోలీసులు నేరాల ని వారణపై దృష్టి సారించాలని, కేసుల విషయంలో ఎస్‌ఓపిను అమలు చేయాలన్నారు. తెలం గాణలోని అన్ని పోలీసు స్టేషన్‌లలో ఒకే రకమైన సేవలు ఉండాలని ఎట్టి పరిస్థితులల్లో ప్రజలను కించపర్చడం, అవమానించడం చేయకుడదని తెలిపారు. అనంతరం కార్యాలయ అవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిజిపి మహేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పోలీసు తాను భాద్యతలు స్వీకరించిన అనంతరం నూత నంగా ఏర్పాడిన జిల్లాల పర్యటనలో భాగంగా మహబూబాబాద్ జిల్లాకు రావడం జరింద న్నారు. 2018సంవత్సరం ఫ్రెండ్లీ పోలీసింగ్ ఇయర్ ఆఫ్ టెక్నాలజీ, సిటిజన్ ఫ్రెండ్లీ పోలీస్‌గా ప్రకటించారు.

నేనుసైతం ప్రాజెక్ట్‌లో భాగంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నాట్లు తెలిపారు. ఒక సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానం అన్నారు.టిఎస్ యాప్‌లో నేరాగాళ్ల ఫోటోలను నిక్షిప్తం చేస్తామన్నారు.ఎక్కువ నేరాలు జరిగే ప్రాంతాలను జియో ట్యాగింగ్ చేశామన్నారు.ప్రభుత్వం పోలీసులకు జీతాలు, అన్ని రకాల మౌళిక సదుపాయాలను కల్పిస్తుందన్నారు. స్టేషన్ ఖర్చులకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే అవసరమైన నిధులను సమాకూరుస్తుందన్నారు. స్టేషన్‌కు వచ్చిన వారిని స్నేహపూరిత వాతావరణంలో కూర్చోబెట్టి వారి నుంచి దరఖాస్తును స్వీకరించాలన్నారు.మహబూబాబాద్ పోలీసుల పనితీరు చాల బాగుందని ఎస్పీ నంద్యాల కోటి రెడ్డిని డిజిపి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ జిల్లాలలోనే మహబూబాబాద్ జిల్లాను పోలీసింగ్‌లో మొదటి స్థానంగా మారుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రావుల గిరిధర్ , డీఎస్పీలు రాజారత్నం, నరేష్‌కుమార్ నాయక్, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సాధారణ ఎన్నికలను తలపిస్తున్న ఆర్యవైశ్యసంఘం ఎన్నికలు



కేసముద్రం,జనవరి 4,మనంన్యూస్ : కేసముద్రం ఆర్యవైశ్య సంఘంకు నిర్వహించనున్న ఎన్నికలు సాధారణ ఎన్నికలను తలపిస్తున్నాయి. ఆర్యవైశ్య సంఘము ఏర్పడ్డనాటి నుండి కమిటి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ఈ సంవత్సరం ఎన్నిక అనివార్యం అయింది. ఆర్యవైశ్య సంఘమునందు 390 మంది వైశ్యులు ఓటు హక్కు కలిగి ఉండగా అధ్యక్షుని బరిలో ప్రముఖ వ్యాపారవేత్త మంచన శ్రీనివాస్, బచ్చు పరమేశ్వర్, తౌనుపునూరి వెంకటేశ్వర్లు ఉన్నారు.ఐతే ఎలాగు గెలువాలనే ఉద్దేశ్యంతో ఎవరికి వారు ఓటు హక్కు కలిగి ఉన్న వారి వద్దకు వెళ్లి తమకే ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఎన్నికలకు సంబంధించిన నమూనాను అందజేస్తున్నారు. ఈ క్రమంలో గురువారం మంచన శ్రీనివాస్ తన అనుచరులతో భారీ సంఖ్యలో బయలు దేరి ఓటర్లను కలిసి తనకు ఓటు వేసి గెలిపించి ఆశీర్వదించాలని కోరుతున్నారు. ప్రచారంలో బాగంగా మండల కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు వోలం రమేష్, వోలం శ్రీనివాస్, మడూరి దినేష్,పుల్లకండ నర్సింహారావు,మిట్టింటి రమేష్‌తో పాటు పలువురు మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారి, స్వాతంత్ర్య సమరయోదుడు వోలం బస్వరాజంతో పాటు పలువురిని కలిసి మంచన శ్రీనివాస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కురవి,మనంన్యూస్ : టీఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం మండల కేంద్రంలో ఎంపీపీ బజ్జూరి ఉమా, ఎంపీడీఓ విజయలక్ష్మిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఉపయోగకరంగా ఈ క్యాలెండర్‌ను రూపొందించారని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వపాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ నాయకులు అవారి శ్రీనివాస్, ఎస్‌కె యాకుబ్, ఎం.ప్రవీన్, సుశీలవసంత, శ్రీలక్ష్మి, శంకర్, సరస్వతి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణ అరెస్టుకు నిరసనగా ధర్నా : ఎమ్మార్పీఎస్

బచ్చన్నపేట, జనవరి 4, మనం న్యూస్: మందకృష్ణ మాదిగ అరెస్టుకు నిరసనగా బస్‌స్టాండు నుండి చౌరస్తావరకు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘ నాయకులు భారి ఎత్తున ర్యాలి తీసి రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గిద్దెల రమేష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం 48గంటల ఉపవాస దీక్షను పార్శిగుట్ట కార్యాలయంలో నిర్వహిస్తుంటే ఎలాంటి షరతులు లేకుండా అరెస్టు చేసి జైలుకు తరలించడం సిగ్గుచేటని అన్నారు. కులవర్గీకరణ కోసం మంద



ధర్నాలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు

కృష్ణ పోరాడుతుంటే కడియం శ్రీహరి మౌనం వహించడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న ఈ ప్రభుత్వం వెంటనే ఢిల్లీలో ఏబీసీడీ సారధ్యంలో వర్గీకరణను అమలు చేయాలని డిమాండు చేశారు. వర్గీకరణకోసం ఎన్ని ఉద్యమాలకైన వెనకాడ బోమ న్నారు. ధర్నాలో సీనియర్ నాయకులు అల్వాల నర్సింగ రావు,అధికార ప్రతినిధి అంజయ్య,అల్వాల దయాకర్,జిల్లా నాయకులు అల్వాల రాజు, అనిల్, పాకాల కర్ణాకర్, ఎర్రబెల్లి గణేష్, పాకాల ప్రకాశ్, కరుణేష్, రమేష్‌లు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ వెంటనే చేపట్టాలి



రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కొడకండ్ల, జనవరి 4, మనం న్యూస్ : ఎస్సీ వర్గీకరణ వెంటనే చేపట్టాలనీ డిమాండ్ చేస్తూ మండలంలోని మొండ్రాయి గ్రామ ప్రధాన రహదారి రోడ్డుపై ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ ఎంఆర్‌పిఎస్ ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి సోమశేఖర్ మాదిగ మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం మాదిగలను మోసం చేస్తుందనీ అన్నారు.ఈ పార్లమెంటులో బిల్లు ఆమోదింపజేసి ఏబీసీడీ వర్గీకరణ చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వల్లూరి మధు మాదిగ, బాకీ నవీన్ మాదిగ, దౌపాటి కొమురమల్లు మాదిగ,హరీశ్ మాదిగ, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు వినతి



ఎంపీడీవోకు వినతి అందజేస్తున్న మద్దెపురం రాజు

గుండాల, జనవరి 4, మనం న్యూస్: మండల కేంద్రంలోని హరిజనవాడలో మురుగు నీరు వీధుల వెంట పారుతుందనీ దానిని పరిష్కరించా లనీ కోరు తూ సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు ఆధ్వ ర్యంలో స్థానిక ఎంపీడీవో పుష్పలీలకు వినతి పత్రాన్ని అంద జేశారు.

ములుగు ఎస్సైకి అభినందనలు తెలిపిన ఎండి రహీముద్దీన్

ములుగు, జనవరి 4, మనం న్యూస్ : ములుగు ఎస్సై ఓదెల వెంకటేష్ కు సిఐ గా ప్రమోషన్ రావడంతో తెలంగాణ సంస్కృతి సారధి ములుగు డివిజన్ అధ్యక్షులు ఎండి రహీమోద్దీన్, ఎస్సీ సెల్ నాయకులు దేవేందర్ లు వారికి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ములుగులో పని చేస్తున్న ఎస్సై ఓదెల వెంకటేష్ కు ప్రమోషం రావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తు గురువారం వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

సంపూర్ణ స్వస్థత ఆరోగ్యం అందరి హక్కు

వెంకటాపూర్, జనవరి 4, మనం న్యూస్ : మండలంలోని నర్సాపూర్, వెంకటాపురం గ్రామంలో స్వస్థత కార్యక్రమం ఎఎన్ఎం లు రజిత, స్వర్ణలత ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సర్పంచ్ లు గై రుద్రమాదేవి, ఎండి రహీమోద్దీన్ హాజరై మాట్లాడుతూ సంపూర్ణ స్వస్థత ఆరోగ్యం అందరి హక్కు కాబట్టి ప్రతి ఒక్కరు వారి వారి ఆరోగ్యాలను కాపాడుకుని ప్రభుత్వం ఇచ్చే మందులను మిషన్‌లను వాడి గ్రామాల్లో ఉండే ప్రజలకు ఏలాంటి రోగాలు ఉన్న తెలంగాణ ప్రభుత్వం అలాంటి పరికరాలను మందులను ఏర్పాటుచేసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుందని వారు అన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరు ప్రభుత్వం ఇచ్చే మందులను వాడాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ శోభారాణి, వసంత, ఆశావర్కర్లు, రమ, నాగరాణి, హేమలత, సరళ తదితరులు పాల్గొన్నారు.

నారాయణపురంలో ముదిరాజ్ గ్రామ కమిటీల ఎన్నిక



బచ్చన్నపేట, జనవరి 4, మనం న్యూస్: మండలంలోని నారాయణ పురం గ్రామంలో ముదిరాజ్ గ్రామ కమిటీ, యూత్ కమిటీ, మహిళా కమిటీలను మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గంగరబోని ఉప్పలయ్య, ప్రధాన కార్యదర్శి బాలసిద్దుల ఆధ్వర్యంలో ఎన్నికున్నట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ముదిరాజ్‌లు సద్వినియోగం చేసుకోవాలని, మత్స్యకారులు ఆర్థికంగా,విద్యా మరియు అన్ని రంగాలలో ఎదగాలని అన్నారు. రానున్న ఎన్నికలలో ముదిరాజ్‌ల సత్తాచాటాలని తెలిపారు. గ్రామ అధ్యక్షులుగా సిద్ది మల్లయ్య,ఉపాధ్యక్షులు చిన్న రాములు,ఇండ్ల కృష్ణ,ప్ర.కా.పి.బాలయ్య,కోశాధికారి పెద్ద రాములు,కార్యదర్శులు నర్సింహులు,బిక్షపతి. యూత్ కమిటీలో అధ్యక్షులు శివ కుమార్, ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్,మధు, ప్ర.కా. కర్ణాకర్,కోశాధికారి జాన్ కుమార్ కార్యదర్శులు, ప్రశాంత్‌లు, మహిళా కమిటీలో అధ్యక్షులు జి.కావ్య, ఉపాధ్యక్షులు మాధవి. డైరెక్టర్లు అనిత,సుజాత,భార్గవి,కనకమ్మ,పద్మ తదితరులు ఉన్నారు.

ఆదివాసీ ఫలాలను దోచుకుంటున్న లంబాడీలు

వాజేడు, మనం న్యూస్ : ఆదివాసీలకు చెందాల్సిన రిజర్వేషన్ ఫలాలను లంబాడీలు అక్రమంగా దోచుకుంటున్నారని ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ (ఏటిఏఫ్) నాయకులు అన్నారు. మండల కేంద్రంలో గురువారం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న తహసీల్దార్ కార్యాలయ ముట్టడిలో బాగంగా ఏటిఏఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోడెబోయిన జయేందర్, మండల ప్రధాన కార్యదర్శి జానకిరామ్‌ల అధ్వర్యంలొఓ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లంబాడీలకు ఎస్టీ కుల సర్టిఫికేట్‌లు ఇవ్వరాదని ఇచ్చిన ఇచ్చిన కులసర్టిపికేట్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిబంధనలు తుంగలో తొక్కి ఆర్టికల్ 342ను అనుగుణంగా రాజ్యాంగ ప్రక్రియను అనుస రించకుండా చట్టబద్దతలేని 149 జివో ద్వారా లంబాడీలు ఎస్టీ జాబితలో చేర్చినట్లు ఆరోపించారు. వెంటనే లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొల గించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు య. రాంబాబు, పి.మల్లాకార్జున్‌రావు, బి.శ్రీనివాస్‌రావు, పి.సాగర్, జె. వెంక టేశ్వరరావు, కె.బాలకృష్ణ, జె.రాజేశ్వరరావు, సంఘం నాయకులు గొంది కామేశ్వరావు, బి.సురేష్. జె.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

ములుగు రూరల్, జనవరి 04 , మన న్యూస్ : మండలంలోని జాకారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన రెండు కుటుంబాలకు టిఆర్ఎస్ పార్టీ పక్షాన మంత్రి చందూలాల్ , మార్కెట్ కమిటి చైర్మన్ ప్రహ్లాద్ ఆదేశాల మేరకు టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మంచోజు బ్రహ్మచారి మృతుల కుటుంబాలకు బియ్యం ఆర్థిక సహాయం చేసారు. కలువాల సరోజన కుటుంబానికి ఒక క్వింటాన్ బియ్యం, కుమ్మరి దుర్గయ్య కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేసారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు గండ్రత్ దామోదర్ , దీర్ల చేరాలు, రాసమల్ల సురేందర్, శామంతుల సమ్మలు, దాసరి రమేష్, కొమ్మరాజు వెంకటేష్, సతీష్, రవిందర్ , రామస్వామి, నరేష్, శ్రీను, సుధాకర్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

జనగామ

ఉత్తమ్‌కుమార్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జంగా

కొడకండ్ల, జనవరి 4, మనం న్యూస్ : పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జంగా రాఘవరెడ్డి గురువారం రోజున పీసీసీ రాష్ట్ర అధ్యక్షులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలియ జేశారు.



ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న జంగా రాఘవరెడ్డి

పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు



పశువులకు టీకాలు వేస్తున్న డాక్టర్ యాకుబ్

గుండాల, జనవరి 4, మనం న్యూస్ : మండలంలోని సుద్దాల గ్రామంలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు ఇచ్చారు. గ్రామంలో సుమారుగా 350 పశువులకు టీకాలు ఇచ్చినట్లు పశువైద్యాధికారి యాకుబ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న బట్టు కొండల్‌రావు

గుండాల, జనవరి 4, మనం న్యూస్ : మండలంలోని మాసాన్‌పల్లి గ్రామంలో ఎన్‌జీవోలు బట్టు కొండల్‌రావు, నీరటి పురుషోత్తంల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామస్తులకు పరిశుభ్రత, వ్యక్తిగత మరుగుదొడ్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేమిడి కృష్ణవేణి,అంగన్‌వాడి కార్యకర్తలు మహంకాళి లలిత, యెలిపెద్ది వీరలక్ష్మి, టీడీపి మండల యూత్ అధ్యక్షులు బింగి నగేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలి

మరిపెడ, మనం న్యూస్ : గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు అల్వాల వీరయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బానాల వీరన్నలు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని తాళ్ళూకల్ గిరిపురం గ్రామాలో టీమాస్ బృందం పర్యటించి గ్రామాల్లోని సమస్యలపై అధ్యాయనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రెండు గ్రామాల్లో కూడా ఇంకుడు గుంతలు మరుగుదొడ్లు నిర్మించిన లబ్ధిదారులకు నెలలు గడుస్తున్న నేటికి బిల్లులు రాక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. దళిత గిరిజనులకు 3 ఎకరాల భూమి, డబుల్ బెడ్రూంలు ఆచరణలకు నోచుకోలేదని, తాళ్ళూకల్ గ్రామంలో వీధిలైట్లు లేక ప్రజలు చీకట్లో మగ్గుతున్నారని అన్నారు. గ్రామాల్లో కుక్కల బెడత ఎక్కువగా ఉన్నప్పటికి స్థానిక నాయకులు పట్టించుకోవటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లూరు దేవయ్య, లచ్చయ్య, ఆకుల కృష్ణయ్య, వెంకన్న, శ్రీరాములు, రామన్న, కృష్ణ, రాములు, సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ గ్రామీణం

సంజీవని ఆశ్రమాన్ని తనిఖీ చేసిన అసిస్టెంట్ కలెక్టర్



అశ్రమంలో బాలబాలికలతో మాట్లాడుతున్న కలెక్టర్

నర్సంపేట,జనవరి 4 మనం న్యూస్ : నర్సంపే పట్టణంలోని మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ సంజీవని ఆశ్రమాన్ని వరంగల్ రూరల్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సంతోష్,బాలలసంరక్షణాధికారి మహేందర్‌రెడ్డిలు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని రికార్డులను, గదులను పరిశీలించారు. జేజే యాక్టు ప్రకారం అశ్రమం ఉందని అసిస్టెంట్ కలెక్టర్ తెలిపారు. అనాధబాలబాలికలతో కలెక్టర్ మాట్లాడుతూ వసతులను ఉపయోగించుకుని ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీడిపివో పద్మ, అశ్రమం చైర్మన్ డాక్టర్ మోహన్‌రావు, వినోద, నల్లమల్లయ్య పాల్గొన్నారు.

పేదలకు చూపు ప్రసాదిస్తున్న లయన్స్‌క్లబ్



వైద్యచికిత్సలకు వృద్ధులను తరలిస్తున్న వైద్యులు

నర్సంపేట, జనవరి 4 మనం న్యూస్ : నర్సంపేట డివిజన్‌లోని వందలాది మంది పేద ప్రజలకు కంటిచూపును ప్రసాధిస్తున్న లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని నర్సంపేట నగరపంచాయతి చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్ మాట్లాడుతూ క్లబ్ ఆద్వర్యంలో 4వ విడుత 12 మందికి కంటి పరీక్షల కోసం వారిని వరంగల్ ప్రాంతీయ కంటి ఆసుపత్రికి తరలించారు. నేత్ర శస్త్ర చికిత్సలకు లయన్స్‌క్లబ్ నిరంతరం సేవలు అందిస్తున్నందున లయన్స్ క్లబ్ వారికి పేదలు ఎంతో రుణపడివుంటారన్నారు. ఇప్పటి వరకు 100 మందికి కంటి ఆపరేషన్లు చేయడించం జరిగిందని లయన్స్‌క్లబ్ ఆద్యక్షుడు డాక్టర్ ఎం. భరత్‌రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ గుంటికిషన్, బోడ రమేష్, మాజీ సర్పంచు నల్లా మనోమర్‌రెడ్డి, కార్యదర్శి ప్రసాద్, కోశాదికారి శ్రీనువాస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

స్టాప్‌బాల్ పోటీకి కాకతీయ విద్యార్థిని ఎంపిక

నర్సంపేట, జనవరి 4 మనం న్యూస్ : నర్సంపేట పట్టణంఓని కాకతీయ గ్రాడ్యుయేట్స్ జూనియర్ కళాశాలలో సీఇసీ చదువుతున్న బి.మౌనిక జాతీయ స్థాయిలో నిర్వహించే స్టాప్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. హైద్రాబాద్‌లోని ఎల్‌బిస్టేడియంలో జనవరి 7 నుండి స్టాప్‌బాల్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని, గుజరాత్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి స్టాప్‌బాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. విద్యార్దినీ ఏసీపి సునితామోహన్ అభినందిస్తూ మెడల్ బోకే,షీల్డ్‌లతో, ఖర్చుల నిమిత్తం 2 వేల ఆర్దిక సహాయం అందించడం జరిగిందని తలిపారు. విద్యార్దినీలు క్రీడల్లోను, చదువులోను ప్రతిభను చూపి మంచి ఉద్యోగంలో స్థిరపడాలని,జాతీయ జట్టుకుప్రాతినిద్యం వహించి నర్సంపేట కీర్తిని ప్రపంచస్థాయిలో చాటాలని ఏసీపీ సునితామోహన్ అన్నారు. ఈకార్యక్రమంలో ప్రన్సిపాల్ వీరమల్ల మాధవరెడ్డి,ఎవో కె.వీరారెడ్డి,అద్యాపకులు పాల్గొన్నారు.

జారుడు బండతో చిన్నారులకు గాయాలు!

- తుప్పుపట్టిన జారుడు బండ పట్టించుకోని ప్రధానోపాధ్యాయురాలు
- కనీసమరమ్మతులు చేపట్టని వైనం

దుగ్గొండి, జనవరి 4, మనంన్యూస్‌ః పిల్లలకు పాఠశాలలో చదుతో ఆటపాటలు ఎంతో అవసరమని అంటున్న విధ్యాశాఖ పిల్లలపట్ల నిర్లక్షం వహిస్తున్నదని వందశాతంగా చెప్పవచ్చు. గురువారం మండల కేంద్రంలోని ప్రాధమిక పాఠశాల ఆవరణంలోని శిథిలావస్థకుచేరి తుప్పుపట్టిన జారుడు బండపై అభం శుభం తెలియని పిల్లలు ఈజారుడు బండపై జారుడు ఆట ఆడితే తుప్పుపట్టి చీరుకలు వాసిన ఇనుప రేకు కాళ్ళకు చేతులకు కోసుకుని రక్తాలు కారిగాయాలవుతాయనేదాన్ని మైమర్చిపోయి ఆడుకుంటున్న దృశ్యం (మనం న్యూస్) కంటపడింది. ఇలాంటి శిథిలావస్థకు చేరిన తప్పుపట్టిన జారుడు బండను తొలగించి పటిష్టమైన మరమ్మత్తులతో కూడిన మరోజారుడు బండను పిల్లల ఆటపాటలకోసం బిగించాలని ప్రభుత్వపాఠశాలలో చదువుతున్న విధ్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.ప్రమాదానికి నెలవైన జారుడుబండతో పిల్లలకు గాయాలైనట్లయితే సెప్టిక్‌లు జరుగడమేకాకుండా సైడ్ఎఫెక్ట్‌లకు దారితీస్తుందని అంటున్నారు.

ప్రధానోపాధ్యాయురాలు శృతికీర్తి వివరణ : (మనం న్యూస్) ప్రధానోపాధ్యాయురాలు శృతికీర్తిని వివరణ కోరగా జారుడు బండను తొలగించడానికి, కొత్తగా జారుడుబండను తెచ్చిపెట్టడానికి స్కూల్‌కు సంబందించి ఫండ్ ఏమిలేదని అంటున్నారు. ఇప్పటికే చాలా డబ్బులను ఖర్చుచేసానని,అవసరమైతే జారుడుబండచుట్టూ ముల్లకంచెను వేయిస్తానని బదులిస్తున్నారు.పాఠశాల ఆవరణంలో ఉన్న జారుడుబండ చుట్టూ ముల్లకంచ వేయడంవల్ల పిల్లలకు ఏదోఒక విదంగా అపాయమని ఆఉపాధ్యాయురాలు గమనించుకోలేక పోతున్నది. ఇప్పటికైన సంబదిత ఎంఇవో చొరవతీసుకుని జారుడుబండకు మరమ్మత్తులు చేపట్టేలా చూడాలని విధ్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.



జారుడుబండ విరిగిన దృశ్యం

బిట్స్‌లో ముగిసిన ఎఫ్‌ట్రానిక్స్ ఉద్యోగ నియామకాలు



నియామక ఇంటర్వ్యూలలోపాల్గొన్న విద్యార్థులు

నర్సంపేట, జనవరి 4 మనం న్యూస్ : నర్సంపేట మండలంలోని లక్నెపల్లి బిట్స్ కళాశాలలో గురువారం ఎఫ్‌ట్రానిక్స్ సంస్థ నిర్వహించిన ఉద్యోగ నియామకాలు ముగిసినట్లు చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ఎస్.హరిహరన్ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా దేశాభివృద్దిలో తోడ్పడుతున్న ఈ సంస్థ తమ కళాశాలకు రావడం గర్వకారణమని హజరు అయిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. బి. తేజస్వ ఉదయం 10 గంటలకు మొదలైన ఈ నియామకాలకు బిటెక్ చివరి సంవత్సరం చదువుతున్న ఈసీఈ, ఈఈఈ, సీఎస్ఈలో అర్హతగల వారు మొత్తం 170 మంది విద్యార్థులు హజరు కాగా మొదట ఆన్‌లైన్ వ్రాత పరిక్ష, ఐక్యుటెస్ట్, టెక్నికల్ టెస్ట్‌లు నిర్వహించి క్వాలిఫై అయిన విద్యార్థులకు టెక్నికల్, హెచ్‌ఆర్ రౌండ్స్ కంపెనీ ఆఫీస్‌లో ఉంటాయని,విద్యార్థులు కంపెనీ జాబ్ రోల్ ప్రకారం కావలసిన అంశాలలో నైపుణ్యతను ఫైనల్ రౌండ్స్‌కు ముందు పెంపొందించుకోవాలని తెలిపారు. ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ అబ్దుల్ మొయిద్ మాట్లాడుతూ నివారంబిట్స్ కళాశాలకు చెందిన బిటెక్ చివరి సంవత్సరం చదువుతున్న సివిల్ విద్యార్థులకు రెహెబోత్ సర్వేయింగ్ సంస్థ వారు ఉద్యోగ నియామకాలను నిర్వహస్తున్నారని, ఈ సంస్థసర్వేయింగ్,ప్లానింగ్, డిజైనింగ్ వంటి అంశాలపై నియామకాలను నిర్వహిస్తుందని విద్యార్థులు సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.ఓ. ఎస్.సురేష్, మేనేజర్ పి.యాదగిరి వివిధ విభాగాధిపతులు, ప్లేస్‌మెంట్ కోఆర్డినేటర్లు పాల్గోన్నారు.

కేసీఆర్ కిట్‌ను అందచేసిన డాక్టర్లు



కేసీఆర్ కిట్ అందచేస్తున్న డాక్టర్

ఖానాపురం, జనవరి 4, మనం న్యూస్: మండలంలోని అశోకనగర్ గ్రామానికి చెందిన గడ్డం మౌనిక అనే మహిళ గురువాంర సుఖప్రసవం అయినట్లు డాక్టర్ విపిన్‌కుమార్ తెలిపారు. అనంతరం తల్లిబిడ్డలు క్షేమంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. వారికి కెసిఆర్ కిట్‌ను అందచేశారు. ఈకార్యక్రమంలో వైద్యసిబ్బంది ప్రేమలత, నీరజ, కనక మహాలక్ష్మి, రజిని, పద్మ, విజయ, విజయలక్ష్మి, సుజాత, సునిత, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యసూత్రాలను పాటిస్తేనే మనిషికి ఉల్లాసం



లబ్దిదారులతో ఎంపిడివొ పల్లవి

దుగ్గొండి, జనవరి 4, మనం న్యూస్ : ప్రతీ ఒక్కరు ఆరోగ్యవంతమైన జీవనం కొనసాగించేందుకే ఆరోగ్యసూత్రాలను పాటించాలని అందుకు స్వచ్ఛభారత్‌తో కూడిన మరుగుదొడ్ల నిర్మాణమే అన్ని అనారోగ్యాలకు నిరూలనమైన ఛర్యఅని యంపిడవొ గుంటి.పల్లవి అన్నారు. గురువారం మండలంలోని తొగర్రాయ్ గ్రామంలో ఆమె మరుగుదొడ్ల నిర్మాణ పనులను పర్మవేక్షించారు.ఈసందర్భంగా గ్రామస్తులకు మరుగుదొడ్డితోకూడిన లాభాలను తెలిపారు స్వచ్ఛభారత్‌తో కలిగే ఆరోగ్యసూత్రాలను అవగాహనపరిచారు. ఈకర్యాక్రమంలో ఇఒపిఆర్‌డి యండి ఖాజామైనోద్దీన్, సూపరెండెంట్ భాస్కర్, ఎపియం.గుజ్జుల.రాజ్‌కుమార్ సిఎలు,పద్మ,విఒఅద్యక్షురాలు,ఫీల్డ్ సిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తను పరామర్శించిన ఎంపీపీ



ఖానాపురం, జనవరి 4, మనం న్యూస్: రోడ్డు ప్రమాదంలో మండలంలోని అశోకనగర్ గ్రామానికి చెందిన పేరాల సందీప్ అనే వ్యక్తి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై గాయాలు కాగా మండల ఎంపిపి తక్కళ్లపల్లి రవిందర్‌రావు గురువారం పరామర్శించారు. ఆయనకు మెరుగైె వైద్యం పార్టి తరపున అందిస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో కిసాన్ సెల్ అద్యక్షుడు తక్కళ్లపల్లి కిషన్‌రావు, పినింటి సురేందర్‌రావు, శ్రీను, ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో టీఆర్ఎస్ విఫలం

ఖానాపురం, జనవరి 4, మనం న్యూస్: టిఆర్ఎస్ ప్రభుత్వం అదికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన హామీలను అదికారంలోకి రాంగానే హామీలు నెరవేర్చడంలో సిపిఎం మండల కార్యదర్వి అశోకనగర్ సర్పంచ్ ముంజాల సాయిలు ఆరోపించారు. మండలంలోని అశోకనగర్ గ్రామంలో సిపిఎం మండల కమిటీ సమావేశం మల్లయ్య అద్యక్షతన ఏర్పాటు చేసి ముఖ్య అతిదిగా మండల కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ దళిత, బిసి, గిరిజనలకు కనీస అవసరాలను తీర్చడంలో , ప్రజలకు ఇచ్చిన హామీలను అదికారంలోకి వచ్చి విస్మరించి, కొత్త కొత్త మాటలు చెప్పుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మద్ది అశోక్, ముంజాల రమేష్, రాములు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సాయిలు

ఆరోపణలతో దద్దరిల్లిన సర్వసభ్య సమావేశం

- అంగన్ వాడి కేంద్రాలపై ధ్వజ మెత్తిన సభ్యులు
- లోను కావాలంటే సీఏల చేతులు తడపాల్సి వస్తుందని వాదనలు



సమావేశంలొ మాట్లాడుతున్న నాయకులు



సమావేశానికి హాజరైన సభ్యులు

ఆత్మకూరు, జనవరి 4, మనం న్యూస్: దామెర, ఆత్మకూరు మండలాల ఉమ్మడిగా నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం ఆరోపణలతో దద్దరిల్లింది. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడివొ కార్యాలయంలో ఎంపిపి గోపు మల్లిఖార్జున్ అధ్యక్షతన జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేశారు. మండలాల్లో అంగన్‌వాడి కేంద్రాల నిర్వహణ గాడి తప్పుతున్నప్పటికి సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపంతో కేంద్రాల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు ఆరోపించారు. మహిళా సంఘాల సభ్యుల నుండి సీఏలు బ్యాంకు రుణాలు ఇప్పించేందుకు డబ్బులు వసూలు చేస్తున్నారని దామెర మండలం పసరగొండ సర్పంచ్, ఎంపిటిసిలు ఆరోపించారు. ఎన్ని సార్లు అధికారుల ధృష్టికి తీసుకువచ్చినప్పటికి ఫలితం లేకుండా పోతుందన్నారు. సీఏలు లక్ష రూపాయల లోను ఇప్పించడానికి 500 రూపాయలు వసూలు చేస్తున్నారని వారు సభ లో తెలిపారు. మిషన్ భగీరథ పనులపై ఉన్నతాధికుల పర్యవేక్షణ లోపంతో పనుల్లొ జాప్యం కొనసాగుతూ, నాణ్యత లోపిస్తుందని పెద్దాపూర్ ఎంపిటిసి సభ్యుడు రమేష్ ఆరోపించారు. వాటర్ ట్యాంకుల నిర్మాణంలో నాణ్యత లేక పోవడం వలన భవిష్యత్తులో చాలా ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. అవసరం ఉన్న చోట వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేయకుండా అవసరం లేని చోట నిర్మాణం చేసి కాంట్రాక్టర్లు చేతులు దులుపుకుంటున్నారని సభలో వాదించారు. వ్యవసాయ శాఖ అధికారి అందుబాటులో లేక పోవడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, కనీసం సర్వసభ్య సమావేశానికి కూడా హాజరు కానంత బిజీ షేడ్యూలు ఏమిటని సభ్యులు ఆరోపించారు. మండలంలొని అన్ని శాఖల అధికారులకు సమాచారం అందినప్పటికి అశ్రద్దతో హాజరు కాని సభ్యులపై చర్యలు తీసుకోవాలని సభ్యులు ఎంపిపిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివొ నర్మద, జడ్పీటిసి లేతాకుల సంజీవ రెడ్డి, ఆత్మకూరు సర్పంచ్ నాగేల్లి సామేల్, తిరుమలగిరి సర్పంచ్ సారంగపాణి, ఎంపిటిసిలు నత్తి తేజా కుమారి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఇనుగాల



పరకాల, జనవరి 4, మనంన్యూస్ : మండలంలోని వెల్లంపల్లి రాయపర్తి గ్రామాలలో అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్తల మృతుల కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ ఇనుగాల వెంకట్రామి రెడ్డి గురువారం పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా వెల్లంపల్లి గ్రామంలోని బుర్ర రాజయ్య (76) వారి కుటుంబ సభ్యులను అదే విధంగా రాయపర్తి గ్రామ సర్పంచ్ కడారి సమ్మయ్య మామయ్య వంగ రాములు (56) వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ తరుపున ఆదుకునేలా చూస్తానని అన్నారు. అనంతరం వీరస్వామి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. వీరి వెంట మండల అధ్యక్షులు కిష్టయ్య, నాయకులు మళ్లారెడ్డి, మల్లేషం ఉన్నారు.

కృష్ణమాదిగను వెంటనే విడుదల చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

సంగెం, జనవరి 4, మనంన్యూస్ః ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని దీక్ష చేపడుతున్న మంద కృష్ణమాదిగను అరెస్టు చేసిన పోలీసులు వెంటనే ఆయనను విడుదల చేసి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు సీఎం కేసిఆర్ అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని ఎమ్మార్పీఎస్ వరంగల్ రూరల్ ఇన్‌చార్జ్ చెలిగపోగు వెంకటేశ్వర్ రావుమాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని గురువారం డిప్యూటీ తహశీల్దార్ రాజ్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వస్తే వందరోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెడతామని హామీలు ఇచ్చిన ఆ పార్టీ అగ్రనేతలు ఇచ్చిన హామీలను విస్మరించారని గుర్తుచేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు నకిరేకంటి యాకయ్య, నాయకులు ప్రణయ్‌దీప్‌మాదిగ, మాదాసి రాంబాబుమాదిగ, గుండేటి పద్మశ్రీనివాస్‌మాదిగ, పసునూరి భాస్కర్‌మాదిగ, రమేష్‌మాదిగ, నవీన్, విజయ్, స్వామి, కిషన్, శ్రీనివాస్, అనిల్, సుగుణ, కవిత తదితరులు పాల్గొన్నారు.

25 లోపు ఓడిఎఫ్ గ్రామాలుగా ప్రకటించాలి

పరకాల రూరల్ , జనవరి 4, మనంన్యూస్ : ఈ నెల 25 లోపు మండలంలోని ప్రతీ గ్రామాన్ని ఓడిఎఫ్ గ్రామాలుగా ఏర్పాలు చేయాలని బీసి వెల్‌ఫేర్ జిల్లా అధికారి నర్సింహరాములు అన్నారు. గురువారం మండలంలోని మల్లక్కపేట, కౌకొండ, పులిగిల్ల, చౌటుపర్తి, క్రీమ్రపురం గ్రామాలలో పర్యటించి మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 25లోపు మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని పూర్తి చేయని వ్యక్తులకు రేషన్ బియ్యం పంపిణీ, నల్లాల ద్వారా నీటి పంపిణీ, కరెంటును నిలిపివేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వమే మరుగుదొడ్లను నిర్మించుకోవాలని నేరుగా ఖాతాలోకే డబ్బులను జమచేస్తుంటే మరుగుదొడ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం చేస్తున్న ఇంటి యాజమాన్యులు తీరు సరిగా లేదని వాపోయారు. పులిగిల్ల గ్రామంలోని మరుగుదొడ్లు పనులను చేపడుతున్న ఓ ఇంటి నిర్వాహకున్ని ఇదేంతీరని అడిగితే నిర్లక్ష్యంతో నాకు పని ఉంది చేస్తా చేస్తా అంటూ వెలుతున్నాడే తప్ప సమాధానం లేదని అన్నాడు. అధికారుల్లో స్పందన ఉన్నప్పటికిని ప్రజల్లో స్పందన లేదని అన్నారు. గ్రామాల్లో ఇప్పటి వరకు 85 శాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయని మిగతా వాటిని ఈ నెల 25 లోపు పూర్తిచేయించేలా అధికారులు చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీవో శ్రీనివాస్, ఏపీవో సునీత, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

వరంగల్ గ్రామీణం

మోటారు వాహనాల తనిఖీ



పరకాల , జనవరి 4, మనంన్యూస్ : పట్టణంలో అడిషినల్ మోటార్ వేకిల్ ఇన్స్‌పెక్టర్ డి స్వర్ణలత, ఆర్టీసి అధికారుల ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో మోటారు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పట్టణానికి చేరుకునే ఆటో, టాటా మ్యాజిక్, గూడ్స్, లారీలను తనిఖీలు చేసి డ్రైవర్లకు వాహణాలకు లైసెన్స్, ఇన్సూరెన్స్ వాహనాలు పరిమీన్లను తనిఖీలు చేసి లేని వారి పై కేసులను నమోదుచేసి పెనాల్టీలను విధించారు. ఈ సందర్భంగా మేటార్ వేకిల్ ఇన్స్‌పెక్టర్ స్వర్ణలత మాట్లాడుతూ వాహనాలకు డ్రైవర్లకు లైసెన్స్ ఇన్సూరెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్టరీత్య నేరమని అట్టి వాహనాలను, లైసెన్సులేని డ్రైవర్ల పై కేసులు నమోదుచేయడం జరుగుతుందని అన్నారు. అంతే కాకుండా వాహనాదారులు తప్పకుండా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని నిబంధనలు పాటించాలని మూల మలుపుల వద్ద వాహనాల స్పీడ్ తగ్గించాలని జన సమూహ, మూల మలుపులలో వాహనాల స్పీడ్ తగ్గించాలని అతిక లోడ్ తీసుకు రావద్దని పాసింజర్ వాహనాలలో జంతువులను తరలించవద్దని అట్లు చేసినట్లయితే ఆర్టీఏ రూల్స్ ప్రకారంగా అట్టి వ్యక్తుల పై చర్యలు తీసకుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి ఇన్స్‌పెక్టర్ అశోక్‌రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

7న ఛలో జమ్మికుంట ఐక్య వేదికను విజయవంతం చేయాలి

నల్లబెల్లి జనవరి04 మనం న్యూస్:ఆరె క్షత్రియుల సమస్యలపై ఈ నెల 07న జమ్మికుంలో నిర్వహిస్తూన్న భహిరంగా సభను ఆరె క్షత్రియులు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని ఆరె క్షత్రియ సంఘం జిల్లా నాయకుడు నాగంపేల్లి విరన్న అన్నారు.గురువారం మండలకేంద్రంలోని గ్రామాపంచాయితి ఆవరణలో ఎర్పాటు చేసిన వితేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు జమ్మికుంటలో జరిగే సభలో ఆరె క్షత్రియులకు జరుగుతన్న అన్యాయం పైన ముఖ్యంగా ఒబిసి సమస్యపై,ప్రత్యేక కార్పోరేష్,మూడు పేర్లతో రెండు గ్రూపులలో ఉన్న జాతిని ఓకే గ్రూపులో చేర్చాడం మొదలైనా వాటిపై ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు.



ఎన్‌బిఎల్ కరపత్రం విడుదల చేసున్ననాయకులు



మనం®
website: www.manamnews.com
CLASSIFIEDS(క్లాసిఫైడ్స్)
* website ప్రకటనలు ఉచితం
'మనం' దినపత్రికలో క్లాసిఫైడ్స్ ప్రకటనలు ఇవ్వండి. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందండి.
ప్రక్కచిత్రంలోని ప్రకటనల క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించండి.
9989675126
4 లైన్ల ప్రకటనకు
కేవలం రూ॥ 300/-
ప్రతి అదనపు లైనుకు రూ.50/-

విద్యూత్ అధికారుల నిర్లక్ష్యానికి కాలిబూడిదైన కంది పంట


మంటలను ఆర్పుతున్న రైతులు

చిన్నగూడూరు,జనవరి 4,మనంన్యూస్ చిన్నగూడూరు మండల కేంద్రం పరిధిలో కంచనపల్లి లలిత అనే రైతుకు చెందిన 3ఏకరాల కంది చేను ప్రమాదవశాత్తు కాలిబూడిద కావడంతో రూ.1 లక్ష నష్టం జరిగింది.గురువారం చిన్నగూడూరు రెవిన్యూ పరిధిలో టిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు 3ఎకరాల భూమిలో కంది పంటసాగుచేశారు.కంది చేను కాపు బాగానే ఉన్నది.నోటికాడికొచ్చి పంటచేను పైనుండి విద్యుత్తు తీగలు క్రిందికి కిందికి వేలాడి ఉండటంతో రైతులు ఎన్నిసార్లు విధ్యుత్తు అధికారులు విన్నవించుకున్న వారు పట్టించుకోకపోవడంతో ఈరోజు విద్యుత్తు తీగలు ఒకదానితో మరొకటి మెలిపడి మండలు చెలరేగి క్రింగనే ఉన్న కందిచేను అగ్గికి ఆహుతి అయిందని రైతులు ఆవేదన వ్యక్తం చెస్తున్నారు.జరిగిన నష్టానికి ప్రభుత్వ అధికారులు వెంటనే విచారణ చేపట్టి నష్టపరిహారాన్ని అందించి రైతును ఆదుకోవాలని రైతుసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

గాయపరిచిన వ్యక్తికి రిమాండ్

కొడకండ్ల,జనవరి 4,మనం న్యూస్: మండలంలోని పాఖాల గ్రామానికి చెందిన కన్నెబోయిన మహిపాల్ అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన దేశబోయిన అయిలమల్లు అనే వ్యక్తి దాడి చేసి తీవ్ర గాయపరిచినందున అతనిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు.ఇలాంటి ఘటనలు మరల పునరావృతం అయినట్లయితే వారిపై రౌడీషీటర్‌గా కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామనీ ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

నాలుగు క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

కేసముద్రం,జనవరి 4,మనంన్యూస్: మండలంలోని ధన్నసరి శివారు బిచ్చానాయక్ తండ వద్ద గురువారం ఉదయం 4 క్వింటాళ్ల నల్ల బెల్లం 20 కిలోల పటిక స్వాదీనం చేసుకోవడంతో పాటు సంబందిత వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పోల్‌రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం..ఉదయం బిచ్చానాయక్ తండ వద్ద నల్లబెల్లం తరలిస్తున్నారని తెలిసిన సమాచారం మేరకు వెళ్లి దాడులు చేయగా మండల కేంద్రంలోని బడి తండాకు చెందిన బాదావత్ సురేష్ ,నాగుతో పాటు మరో మహిళ తండా సమీపంలోని పొలాలలో నల్లబెల్లం ,పటిక తరలించడాన్ని గమనించినట్లు తెలిపారు. వెంటనే నల్లబెల్లం,పటికను స్వాదీనం చేసుకోవడంతో పాటు ముగ్గురిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

రైల్వేశాఖకు సమయపాలన విషయం పట్టదా?

డోర్నకల్,మనంన్యూస్: సమయానుకూలంగా ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చాల్సిన రైల్వేశాఖ అసమర్థత ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేసింది. కొంది సేపు ఆలస్యంగా వస్తేనే సహించలేని ప్రయాణికులు గంటల తరబడి లేటు రావటంతో ప్రయాణికులు అనేక ఇబ్బందుల పాలయ్యారు. సమయ పాలనపై రైల్వే శాఖకు పట్టింపు లేకపోవటం విచారణకరమని పలువురు ప్రయానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో హజ్రాత్‌నిజాముద్దీన్ నుండి విశాఖపట్నం వెళ్ళాల్సిన రైలు నెం 12860 లింక్ ఎక్స్‌ప్రెస్ ప్రతినిత్యం డోర్నకల్‌కు తెల్లవారు జామున 3.50 గంటలకు వస్తుంది. అలాంటిది గురువారం 8.50 గంటల ఆలస్యంతో మధ్యాహ్నం 12.50 గంటలకు చేరుకుంది. ఇంతటిఆలస్యన్ని తట్టుకోలేక ఇబ్బందులకు గురైనప్రయానికుల నుండి అసంతృప్తితో పాటు మహిళలు, పిల్లలు ఇబ్బందులు పడినట్లు తెలుసింది. ఇదిలా ఉండగా ఆదిలాబాద్ నుండి తిరుపతి నడిచే ఎక్స్‌ప్రెస్ రైళ్ళు సైతం గంటల కొది ఆలస్యంగా నడుస్తుండటంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

యువకుడి దారుణహత్య

- హసన్‌పర్తి మండలం కలకలం
- కళ్లలో కారం చల్లి, బండరాయి మోది
- పరారీలో నిందితులు


హత్య జరిగిన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసు అధికారి


హత్యకు గురైన కుమారస్వామి

వరంగల్ క్రైం/భీమారం, జనవరి 4, మనంన్యూస్: వరంగల్ అర్బన్ జిల్లా పరిధిలోని 55వ డివిజన్‌లో గురువారం యువకుడు దారుణంగా హత్యకు గురయ్యాడు. చాలాకాలంగా ప్రశాంతంగా ఉన్న గ్రామం ఒక్కసారిగా హత్యతో ఉలిక్కిపడింది. కోడి కూత వినాల్సిన సమయంలో చావు కేక వినపడింది. ఈ విషాద సంఘటన చూసి గ్రామస్తులు భయభ్రాంతులకు గురయ్యారు. సంఘటన స్థలాన్ని ఏసీపీ సత్యనారాయణ, హసన్‌పర్తి సిఐ పుల్యాల కిషన్ సందర్శించి హత్యఘటనను విచారించారు. పోలీసుల కథనం ప్రకారం భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరు గ్రామానికి చెందిన చిత్తరి వెంకటయ్య-సమ్మక్కలకు ఏడుగురు సంతానం. వారిలో ముగ్గురు కుమార్తెలు, నలుగురు కుమారులు. ఇందులో మూడవ కుమారుడు చిత్తరి కుమారస్వామి అలియాస్ కుమార్ (31) తన కుటుంబంతో కొంతకాలంగా హసన్‌పర్తి మండలంలోని బుడగజంగాల కాలనీలో అద్దెకు ఉంటున్నాడు. స్థానిక బుడుగజంగాల కాలనీకి చెందిన వరుసకు సోదరుడు చిత్తరి వెంకటేష్‌తో కలసి రేషన్‌బియ్యాన్ని వివిధ గ్రామాలు తిరిగి బియ్యాన్ని సేకరించి వివిధ ప్రాంతాలకు ఎగుమతి చేసేవారు. గత కొంతకాలంగా లావాదే వీల విషయంలో ఇద్దరి మధ్య విబేధాలు ఏర్పడ్డాయి. ఈ క్రమంలో ముల్కనూరుకు చెందిన వివాహితతో అక్రమసంబంధం వెంకటేష్ పెట్టుకోవడంతో గత నెలరోజుల క్రితం పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ జరిగింది. అయితే పెద్దమనుషుల సమక్షంలో వెంకటేష్‌కు 4లక్షల రూపాయల జరిమానా విధించారు. వ్యాపార లావాదేవీలు, పంచాయితీ తీర్మానంలో చిత్తరి కుమారస్వామిదే పాత్ర ఎక్కువగా ఉందని భావించిన వెంకటేష్ అతడిపై పగను పెంచుకున్నాడు. కాగా బుధవారం రాత్రి మద్యం దుకాణం సమీపంలో మద్యం సేవిస్తున్న కుమారస్వామిని మాట్లాడే పని ఉందని అంటూ వెంకటేష్ అతడి స్నేహితులు బందెల అవినాష్, పోతరాజు మధుకర్, మరోకవ్యక్తి హసన్‌పర్తి సినిమా థియేటర్ సమీపంలోకి తీసుకువెళ్లి కళ్లలో కారం చల్లి అతిదారుణంగా కొట్టి బండరాయితో మోదడంతో కుమారస్వామి అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ సంఘటన రాత్రి 10గంటల నుండి 4గంటల మధ్యలో జరిగిందని పోలీసులు భావిస్తున్నారు. మృతుడికి భార్య స్వప్న, ముగ్గురు పిల్లలు ఉన్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. పరారీలో ఉన్న నిందితులను పట్టుకుంటామని పేర్కొన్నారు.

ట్రాక్టర్ డ్రైవర్‌పై యజమాని దాడి


ర్యాలీ నిర్వహిస్తున్న ఇప్పనాయకులు

బయ్యారం, మనంన్యూస్: ట్రాక్టర్ డ్రైవర్‌పై యజమాని దాడి చేసి గాయపరిచిన యజమానిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఇప్టూ ఇరువర్గాలు గురువారం కొత్తపేటలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాధంశెట్టి నాగేశ్వర్‌రావు, బిల్లకంటి సూర్యంలు మాట్లాడుతూ కొత్తపేటకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ షేక్ ముస్తాఫాపై యజమాని సురేష్ దాడి చేసి గాయపర్చాటం హేయమైన చర్య అని ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని, దళితులపై దాడి చేయటం సరైన పద్దతి కాదని అన్నారు. ఏదేని సమస్యలు ఉంటే యూనియన్ ద్వారా పరిష్కరించాలని కోరారు. యజమాని ఇరుగు సురేష్ వివరణ ఇస్తూ తనకు 15వేల అప్పు ఉన్నట్లు తిరిగి డబ్బులు ఇవ్వాలని అడుగగా నా యొక్క ఇనుప పట్టి వద్దకు వచ్చి నాపై దాడి చేయటంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిపై ఎస్సై రవీందర్‌ను వివరణ కొరగా ఇరువురిపై కేసు నమోదు చేసి చికిత్స నిమిత్తం గార్ల ప్రభుత్వ వైద్యశాలకు ఇరువుని పంపించినట్లు ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


రాము పైల్‌ఫోటో

నెక్కొండ, జనవరి 4,మనంన్యూస్; అగి ఉన్న డిసిఎంను బైక్ ఢీకోని యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దీక్షకుంట గ్రామానికి చెందిన కాసుల సారయ్య-మణెమ్మ దంపతుల కు ఇద్దరు కుమారులు అందులో చిన్న కుమా రుడు కాసుల రాము(25) బుధవారం రాత్రి నెక్కొండకు వచ్చి దీక్షకుంటకు తన ద్విచక్ర వాహనంపై వెళ్లుతున్నాడు. అయితే పనికర గ్రామ సమీపంలో అగి ఉన్న డీసీఎంను డీకోన డంతో తలకు తీవ్రగాయాలైనాయి. దీంతో చికిత్స నిమిత్తం నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాము మృతి చెందాడు.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

సెల్‌టవర్ ఎక్కిన యువకుడు

నెక్కొండ, జనవరి 4,మనంన్యూస్; టీఆర్ ఎస్ పార్టీ నుంచి బండి శివ అనే యువకుడిని మండల అధ్యక్షులు గుంటుకు సోమయ్య, శివ పార్టీ వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడుతున్నడంటూ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటన ఇచ్చారు. దీంతో మనస్తాపానికి గురైన శివ గురువారం సెల్‌టవర్ ఎక్కి నేను ఏం తప్పు చేయలేదంటూ నన్ను పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేశారంటూ నిరసన తెలిపారు. దీంతో జిల్లా కోఆప్షన్ సభ్యులు అబ్బుల్‌నబి వచ్చి పార్టీలో కూర్చోని మాట్లాడుకుందామని తెలుపడంతో శివ సెల్‌టవర్ దిగాడు.



టార్చిలైట్ సెల్ పేలి పలువురికి గాయాలు

ఏరియా ఆసుపత్రికి తరలింపు



కేసముద్రం,జనవరి 4,మనంన్యూస్: టార్చిలైట్ సెల్ (బ్యాటరీ) పేలడంతో 7 గురు వ్యక్తులకు గాయాలైన సంఘటన మండలంలోని అన్నారం గ్రామ శివారు ధర్మారం తండాలో గురువారం ఉదయం చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం ఉదయం చలి తీవ్రత ఎక్కువగ ఉండడంతో వెచ్చదనం కోసం చలి మంట వేయగా పెద్దలు,చిన్నారులు కూర్చుని చలి కాచుకుంటున్నారు. ఈ క్రమంలో ఓ విద్యార్థి వద్ద ఉన్న టార్చిలైట్ చలిమంటలో పడడంతో వెంటనే టార్చిలైట్‌లోని బ్యాటరీ పేలి పెద్ద శబ్దం వచ్చింది. వెంటనే తండా వాసులు పరుగెత్తుకొచ్చి చూడగా చలికాచుకుంటున్న చిన్నారులు గుగులోత్ చరణ్, బానోత్ విజయ్, బానోత్ దీపిక తో పాటు రమేష్; హచ్చి బానోత్ భద్రు, గుగులోత్ ప్రకాష్‌లకు గాయాలయ్యాయి. వెంటనే 108 వాహనంలో చికిత్స నిమిత్తం వారిని మహబూబాబాద్‌లోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా అందరి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమచారం.


గాయపడిన దృశ్యం

ఘనంగా ఆటోయూనియన్ అధికార ప్రతినిది జన్మదిన వేడుకలు



నల్లబెల్లి జనవరి 4 మనం న్యూస్: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో నల్లబెల్లి మండల టిఎడియు ఆటోయూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో ఆయూనియన్ రాష్ట్ర అధికార ప్రతినిది శానబోయిన రాజ్‌కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా కేక్ కట్‌చేసి,పండ్లను పంచి పెట్టారు.ఈకర్యక్రమంలో యూనియన్ సభ్యులు రవి,నాగపురి రమేష్ గౌడ్,కొండ మహేందర్,రాజు ,సుధాకర్,నారాయణ్ సింగ్,మహేష్ పాల్గొన్నారు.

ఏజిల్ ఏజెన్సీదే పైచేయి

- ప్రేక్షక పాత్రలో అధికార ఘనం
- నష్టపోతున్న ఔట్‌సోర్సింగ్ వర్కర్లు
- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఏజిల్ ఏజెన్సీ

వరంగల్ అర్బన్ జిల్లా ప్రతినిధి, జనవరి 4, మనం న్యూస్ : ఓరుగల్లులో ఏజిల్ ఏజెన్సీదే పైచేయి...ఆ ఏజెన్సీకి ఎదురే లేదు...అడిగేవారే లేరు... అధికారులు సైతం ప్రేక్షకపాత్రే...దీంతో నగరంలో ఏజిల్ ఏజెన్సీ పరిధిలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ వర్కర్లు తీవ్రంగా నష్టపోతున్నారు. ఏజిల్ ఏజెన్సీ వ్యవహారాన్ని అడిగేవారు లేక ఇష్టానుసారంగా వ్యవహరించడం పరిపాటిగా మారింది. బహిరంగ శ్రమదోపిడికి పాల్పడుతున్నా, నిబంధనలకు విరుద్ధంగా ఔట్‌సోర్సింగ్ వర్కర్లను తొలగిస్తున్నా పట్టించుకునే నాధుడే లేకపోవడం గమనార్హం. నిబంధనలకు విరుద్ధంగా ఏజిల్ ఏజెన్సీ వ్యవహరిస్తుందని, తమకు న్యాయం చేయాలని బాధిత ఔట్‌సోర్సింగ్ వర్కర్లు కార్మికశాఖకు మొరపెట్టుకున్నప్పటికీ ఎలాంటి చర్యలు లేకపోవడం కార్మికశాఖ నిస్సహాయస్థితికి అద్దంపడుతోంది. ఓరుగల్లుకు ముఖ్యకేంద్రంగా ఉన్న ఎంజిఎంలో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్ వర్కర్ల పిఎఫ్, ఇఎస్ఐ చెల్లింపులో అవకతవకలు జరుగుతున్నాయనేది బహిరంగ రహస్యంగా మారింది. ఇక సికె ఎం, హన్మకొండ ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న వర్కర్లను 50 ఏండ్లు నిండాయనే నేపంతో అకారణంగా కొంత మందిని ఏజిల్ ఏజెన్సీ తొలగించినప్పటికీ సంబంధింత అధికారులు పట్టించుకోకపోవడం ఏజిల్ ఏజెన్సీ ఆధిపత్యాన్ని, పై చేయిని సాధించడాన్ని రుజువు చేస్తోందని పలువురు భావిస్తున్నారు. ఉదాహరణకు నగరంలోని వివిధ ఆసుపత్రుల్లో పేషెంట్ కేర్ విభాగంలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు 651 మంది పని చేస్తున్నారు. కాకతీయ మెడికల్ కళాశాలలో 74 మంది, ఎంజిఎం ఆసుప్రతిలో 484 మంది, సికెఎం లో 64, హన్మకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుప్రతిలో 48, టిబి ఆసుప్రతిలో 39, ప్రాంతీయ కంటి ఆసుప్రతిలో 36 మంది పేషెంట్ కేర్ విభాగంలో పని చేస్తున్నారు. వీరితో పాటు సెక్యూరిటీ సిబ్బంది, సానిటేషన్ సిబ్బంది తదితరులు ఏజిల్ ఏజెన్సీ పరిధిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పని చేస్తున్నారు. వీరందరికీ వేతనాల చెల్లింపులో, ఇఎస్ఐ, పిఎఫ్ జమ చేయడంలో అవకతవకలు జరుగుతున్నాయనేది బహిరంగ రహస్యంగా ఉన్నప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఏజిల్ ఏజెన్సీ, కార్మికశాఖ అధికారుల మధ్య రహస్యపు ఒప్పంద ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల ఆశీస్సులతోనే ఏజిల్ ఏజెన్సీ ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా వ్యవహరిస్తోందనే వాదనలు వినిపిస్తున్నాయి.

పదిలో వందశాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

హన్మకొండ టౌన్, జనవరి 4, మనం న్యూస్ : మార్చి నెలలో జరిగే పదవతరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి నారాయణరెడ్డి ప్రధానోపాధ్యాయులకు సూచించారు. గురువారం సాయంత్రం అర్బన్ కలెక్టరేట్ సమావేశ మందిరలో అర్బన్ జిల్లాలోని మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్యాలను నిర్దేశించుకుని ముందస్తు ప్రణాళికలతో రెండు నెలల్లో పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని చెప్పారు. పదవతరగతి పరీక్షల్లో 10/10 జిపిఎ సాధించేలా విద్యార్థులను తయారు చేయాలని అన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించాలని అన్నారు. పదవతరగతి ప్రతి విద్యార్థులకు రోజువారి షెడ్యూల్‌ను ఇచ్చి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులను చదివించేలా శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ హాజరు తక్కువ ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు వచ్చే చేస్తున్నామని చెప్పారు. పదవతరగతి ఫలితాలలో ఇంగ్లీష్ మీడియంలో ఉత్తీర్ణతశాతం ఎక్కువగా ఉంటుందని, తెలుగు మీడియంలో కూడా ఎక్కువశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారులు, మండలాల్లోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

6న మేదరి సంఘం కార్యవర్గ సమావేశం

హన్మకొండ టౌన్, జనవరి 4, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర మేదరి మహిళా సంఘం మొదటి కార్యవర్గ సమావేశం ఈనెల 6వ తేదీన ఏర్పాటు చేయనున్నట్లు వరంగల్ అర్బన్ జిల్లా మేదరి మహిళా సంఘ అధ్యక్షురాలు, ప్రధాన కార్యదర్శి దీకొండ సరిత, చందా స్వరాజ్యం తెలిపారు. గురువారం హన్మకొండ రాజరాజభాపాంధ్ర నిలయంలో మేదరి మహిళా సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి మేదరి మహిళా సంఘం కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశం హన్మకొండ ఎన్జీవోస్‌కాలనీలోని పాపురల్ గార్డెన్‌లో ఈనెల 6న నిర్వహిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో మేదరి రాష్ట్ర మహిళా ప్రతినిధులు, కార్యవర్గసభ్యులు, రాష్ట్ర నాయకులు, అనుబంధ సంఘాల ఉద్యోగులు, యువకులు, ప్రతినిధులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

28న జరిగే పల్స్ పోలియో విజయవంతం చేయాలి

- అర్బన్ డీఎంహెచ్ఓ డాక్టర్ హరీష్‌రాజ్



హన్మకొండ టౌన్, జనవరి 4, మనంన్యూస్: జాతీయ పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ఈనెల 28వ తేదీన నిర్వహిస్తున్నామని, దీనిని విజయవంతం చేయడానికి వైద్యాధికారులు ప్రణాళికలు రూపొందించాలని అర్బన్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.హరీష్‌రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం ప్రాంతీయ నేత్రవైద్యశాల కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ఒకరోజు శిక్షణ కార్యక్రమం ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2011 తరువాత దేశంలో పోలియో కేసులు నమోదు కాలేదని, అయినప్పటికీ పిల్లలందరికీ పోలియోచుక్కలను వేయించాలని అధికారులకు, అన్ని ప్రభుత్వ విభాగాలు, స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని చెప్పారు. జిల్లాలో దాదాపు 1.11లక్షల 5సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యుహెచ్ఓ సర్వలెన్స్ అధికారి డాక్టర్ ప్రగత్‌కుమార్, జిల్లా ఇమ్యునేషన్ అధికారి డాక్టర్ గీతాలక్ష్మి, ఐడిఎస్‌పి సర్వలెన్స్ వైద్యాధికారి డాక్టర్ కృష్ణారావు, జిల్లా మాస్ మీడియా అధికారి వి.అశోక్‌రెడ్డి, గణాంక అధికారి రమేష్‌గాడిగల్, విజయ్, పిహెచ్‌సి వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

- పశువుల వద్దకే సిబ్బంది

భీమదేవరపల్లి, జనవరి 4, మనం న్యూస్: భీమదేవరపల్లి మండలంలో నేటి నుండి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ ఎ.డి. బిక్షపతి అన్నారు. గురువారం ముల్కనూర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పశువుల గర్భం ఈడ్చుకు పోవడం, పాల ఉత్పత్తి తగ్గడం, మరణాల సంఖ్య పెరగడం అనేవి ప్రధానంగా గాలికుంటు వ్యాధి సోకడం వల్ల సంభవిస్తాయన్నారు. బావుల వద్ద, పొలాల వద్ద ఉన్న పుశువుల వద్దకే సిబ్బంది 6 టీంలుగా వెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వంగర పశువైద్యులు రాజిరెడ్డి ముల్కనూర్ డెయిరీ సిబ్బంది శారద, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



టీకాల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎ.డి. బిక్షపతి

ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిన ప్రభుత్వం : సీపీఎం

నర్సంపేట, జనవరి 4 మనం న్యూస్ : తెలంగాణరాష్ట్రంలో ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం మరిచిపోయి, అనేక కుంటిసాకులతో కాలయాపన చేస్తుందని ప్రజా ధనాన్ని దుర్వినియోగం పరుస్తుందని సీపీఎం జిల్లా నాయకులు పెద్దారపురమేష్ ఆరోపించారు. నర్సంపేటపట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ముందు గురువారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణ పేదలకు నివాస స్థలాలు,రెండు పడకల ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేస్తు దర్నా నిర్వహించారు. అనంతరం పార్టీ నాయకులు ఆర్డీవో కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఎర్పడినప్పటి నుండి ఏ ఒక్క హామీని అమలు చేసిన ధాఖలాలు లేవన్నారు. డబుల్‌బెడ్ రూంలు, వస్తాయని ఊరించిన ప్రభుత్వం వాటిని నిర్మించడంలో ఏమాత్రం శ్రద్ద చూపడంలేదన్నారు. నివాస స్థలాలు పేదలు వందల సంఖ్యలో వున్నా ఏ ఒక్కరికి కొత్తగా భూమిని ఇచ్చిన, ఇళ్ల నిర్మించిన పరిస్థితిలేదన్నారు. పట్టణాల్లో రెక్కాడితే డొక్కాడని పేదలు చేసిన ప్రశమంతా కిరాయిలకే పరిపోని పరిస్థితిలో వారు కొట్టుమిట్టాడుతున్నారని, వారి గురించి స్థానిక నాయకులు కూడా ఏమాత్రం పట్టించుకోవడంలేదన్నారు. పేదల పాలిట, రైతుపక్షపాతమైన ప్రబుత్వం అంటూనే పేదలకు ఉక్కుపాదం మోపుతుందని ఆయన ఆరోపించారు. ఈకార్యక్రమంలో సీపీఎం నాయకులు మోటం సరేష్ కుక్కలయాకయ్య, సదానందం, జమున, మల్లేశం,ప్రంగీ, చంద్రకళ, జన్ను నీల, సాంబయ్య, శర్మిల నకిరబోయ్ని మహేష్, పులిపాక రాజేశ్, ఖాజా,బాబా, జ్యోతిలతో పాల్గొన్నారు.

వరంగల్ అర్బన్

ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

- తెలంగాణ మున్సిపల్ ఉద్యోగ కార్మికసంఘం ఆధ్వర్యంలో ఇన్‌ఛార్జి కమిషనర్‌కు వినతి



వరంగల్ అర్బన్ జిల్లా ప్రతినిధి, జనవరి 4, మనంన్యూస్: వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఇన్‌చార్జ్ కమిషనర్ నాగేశ్వర్‌రావుకు వినతిపత్రం సమర్పించారు. ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి గత నెలలో ఆధార్‌కార్డుతో అనుసంధానం చేసిన బయోమెట్రిక్ విధానంలో సమస్యలు తలెత్తయని తెలిపారు. బయోమెట్రిక్ యంత్రంలో చాలామంది కార్మికులకు వేలిముద్రలు పడలేదని, అలాంటి వారికి హాజరుపట్టిక ద్వారానే పని చేయించుకుంటున్నారని తెలిపారు. వేలిముద్రలు పడని కార్మికుల కోసం ప్రత్యేక దృష్టిసారించి మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. గత కొంతకాలం క్రితం దేశాయిపేట ఫిల్టర్‌బెడ్‌లో పనిచేస్తున్న పి.సురేష్ అనే కార్మికుడు కొందరి వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకున్నాడని వివరించారు. సురేష్ ఆత్మహత్యతో ఆ కుటుంబం వీధిపాలైందని తెలిపారు. మృతిచెందిన కార్మికుడి స్థానంలో అతడి భార్యకు పనికల్పించి ఆదుకోవాలని ఇన్‌చార్జ్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. మృతిచెందిన కార్మికుడి స్థానంలో మరోకరిని నియమించి పనిచేయించుకోవడం సరైంది కాదని, తప్పనిసరిగా మృతుడి భార్యకు ఆస్థానంలో అవకాశం కల్పించాలని విన్నవించారు. ఇన్‌చార్జ్ కమిషనర్ సానుకూలంగా స్పందించి తగు చర్యలు చేపడతామని, మృతుడి కుటుంబాన్ని ఆదుకుని న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు వేల్పుల ధర్మరాజు, అధ్యక్షుడు బొట్ల రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లా రమేష్, ఉపాధ్యక్షుడు ఏకు సుధాకర్‌తోపాటు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

- గ్రామసర్పంచ్ రమాదేవి

ఎల్కతుర్తి, జనవరి 4, మనంన్యూస్: మండలంలోని ఎల్కతుర్తి గ్రామంలో గురువారం బాలవికాస ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో స్వచ్ఛ్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ పోలు రమాదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దాంతోపాటు ఎలాంటి వ్యాధులు దరికి చేరవని అన్నారు. అనంతరం గ్రామంలోని శివాలయం వద్ద స్వచ్ఛ్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆలయం చుట్టు ఉన్న రోడ్లను శుభ్రం చేశారు. చెత్తను కాలబెట్టారు. ఈ కార్యక్రమంలో బాలవికాస ప్రతినిధులు, మండల కో ఆర్డినేటర్ వట్టి అన్నమేరి, డెవలప్‌మెంట్ ఏజెంట్లు పోగుల రాజ్‌కుమార్, నద్దునూరి బాబు, గ్రామ ఆదర్శ కమిటీలు చుక్క రాజయ్య, పోలు సంపత్, ఇనుగాల సుధాకర్, సారయ్య, రోకనబోయిన రి, పోలు సమ్మయ్య, ఆశావర్కర్లు కవిత, భాగ్యలక్ష్మి, హసినా, అనసూర్య, విజయలక్ష్మి, సంధ్య, సుజాత, కుమారస్వామి, రమణారెడ్డి, ఆనంద్, అయిలయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




స్వచ్ఛ్‌భారత్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

జోరుగా గిరి గిరి దందా...

- మధ్యతరగతి ప్రజలు, చిరువ్యాపారుస్తులే లక్ష్యం..
- పల్లెల్లో తిరుగుతూ వ్యాపారం...

వరంగల్‌రూరల్‌జిల్లాప్రతినిధి,మనంన్యూస్ : పచ్చని పల్లెల్లో ఫైనాన్సర్లు పాగా వేశారు. మధ్యతరగతి ప్రజలు, చిరు వ్యాపారులే లక్ష్యంగా వారిపై ప్రత్యేక దృష్టిసారించారు.వారి అవసరాలకు ఆసరా చేసుకున్న వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీల వ్యాపారం కొనసాగిస్తున్నారు. బ్యాంకుల్లో అప్పులు అందక ఎక్కువ వడ్డీకైనా సరే తప్పని సరి పరిస్థితుల్లో వారినే అశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా భావించిన వడ్డీ వ్యాపారులు నెక్కొండ, చెన్నారావుపేట, మహబాద్ జిల్లా కేసముద్రం, వర్ధన్నపేట, నర్సంపేట సంగెం తదితర మండలాల్లో తిరుగుతూ. .అక్రమంగా వడ్డీల వ్యాపారం చేస్తున్నారు. అమాయక ప్రజల దగ్గర అధిక వడ్డీలు వసూలు చేస్తూ ఫైనాన్స్ దందాను కొనసాగిస్తున్నారు. గ్రామాల్లో వడ్డీ వ్యాపారం జోరుగా సాగుంతుంది. ఫైనాన్స్ వ్యాపారుల చేతుల్లో చిక్కిన చిరువ్యాపారుల కుటుంబాలు చిధ్రమవుతున్నాయి. చిరువ్యాపారుల పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. ఒక్కసారి వడ్డీ వ్యాపారుల చేతికి చికాకమంటే వారి నంచి బైటపడటం చాల కష్టమని బాధితులు వాపోతున్నారు. అధిక వడ్డీలతో అడ్డంగా దొచుకుం టున్నారనే వాధనలు వినిపిస్తున్నాయి.అభం శుభం తెలియని పల్లెల్లో ఫైనాన్స్ చిచ్చు రేపుతూ దళారులు జోరుగా వడ్డీ వ్యాపారం కొనసాగిస్తు న్నారు. అధిక వడ్డీ వ్యాపారం చేయరాదనే నిబం. దనలు ఉన్నప్పటికి కొనసాగిస్తున్నారనే ఆరోప నలు ఉన్నాయి. జిల్లాలో ఇంత జరుగుతున్న రెవిన్యూ అధికారులు. పోలీసు అధికారులు కానీ పట్టించు కోకపోవడంతో వారి వ్యాపారం మూడు పువ్వు లు, ఆరుకాయలుగా విరజిల్లుతుంది. మారు మూల ప్రాంతాల ప్రజల అవసరాలు, అమాయక త్వాన్ని అంచనా వేసిన వడ్డీ వ్యాపారులు వారా లవారీగా గ్రామాల్లో తిరుగుతూ వ్యాపారం కొనసాగిస్తున్నా రు. ఇలా ఫైనాన్సర్ల ఆగడాలు రోజు రోజుకు మితిమిరి సాగుతున్నాయి. అక్రమ వడ్డీ వ్యాపా రులపై ఎప్పటికప్పుడూ నిఘా నేత్రం పెట్టాల్సిన అధికార యంత్రం గం పట్టించుకోకపోవడంతో పలుఅనుమానా లకు తావీస్తుంది. వ్యాపారుల అధిక వడ్డీలతో పేదల నడ్డి విరుస్తు న్నారనే ఆరోపనలు వ్యక్తం మవుతున్నాయి.



వడ్డీ వ్యాపారం ఇలా...

మారుమూల ప్రాంతాల్లో వడ్డీ వ్యాపారం ఇలా సాగుతుంది. తెలంగాణ ప్రాంతంతో పాటు ఆంధ్ర పాంతం నుంచి వడ్డీ వ్యాపారులు వరంగల్ రూరల్ జిల్లాలోని నర్సంపేట, పరకాల, నెక్కొండ ప్రాంతాలను కేంద్రం గా చేసుకుని వడ్డీ వ్యాపారం కొనసాగి స్తున్నారు.ఈ వడ్డీ వ్యాపారం సోమ వారం మొదలుకుని ఆదివారం వరకు ప్రతి రోజు రోజుకొకరి చొప్పున గ్రామాల్లో ద్విచక్రవాహనంపై తిరుగుతూ వ్యాపారం మొదలుపెడుతారు. ఫైనాన్స్ తీసుకునే వారితో ఖాళీ స్టాంప్ పేపర్‌పై సంతకాలు, వేలిముద్రలు వేయించుకుని ఆ పేపర్లతో పాటు ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, ఇంటిపన్ను రశీదు జిరాక్స్ తీసుకున్న తరువాతనే ఫైనాన్స్ ఇస్తారు. ఫైనాన్స్ తీసుకున్నవారు సరైన సమయానికి వాయిదాలు చెల్లించకపోతే కొర్టులో కేసు వేస్తామని బెదిరిస్తారు. ఒక్క వ్యకితకి రూ, 1000లు ఇవ్వాలంటే వారికి రూ,800లు ఇస్తారు. వెయ్యి రూపాయాలు తీసుకున్న వ్యకిత 12 వారాల్లో వందరూపాయాలు చొప్పున ప్రతివారం కట్టాలి. అంటే 12 వారాలకు రూ,1200లు కట్టాలి. నాలుగు వందలు అధికంగా వడ్డీ చెల్లించాల్సి వస్తుంది. ఇలా అధిక వడ్డీ ప్రజల నుంచి వసూలు చేస్తూ కోట్లతో అక్రమ వ్యాపారం చేస్తున్నారు.

గుడువులోగా చెల్లించకుంటే అధనపు వడ్డీ..

వడ్డీని తీసుకున్న వ్యక్తి గడువులోగా చెల్లించకుంటే ఆ వాయిదా సొమ్ములకు అధనపు వడ్డీ వేస్తారు. ఇలా వందకు 8నుంచి పది రూపాయాల వరకు అధిక వడ్డీ వసూలు చేస్తున్నారు. ఫైనాన్స పొందిన చిరు వ్యాపారుల పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. రోజంగా కష్టపడి సంపాదించిన సొమ్ములు వడ్డీ వ్యాపారులకు చెల్లింస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారు. వడ్డీ వ్యాపారులకు వడ్డీలు కట్టలేక చిరు వ్యాపారులు చితికిపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వడ్డీ వ్యాపారులను అదుపు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

జోరుగా హుషారుగా పల్లెప్రగతి

రాష్ట్రసివిల్‌సప్లయి కార్పోరేషన్ చైర్మన్ పెద్ది

నెక్కొండ, జనవరి 4,మనంన్యూస్; పల్లెప్రగతితో ప్రజల్లోకి రాష్ట్రసివిల్‌సప్లయికార్పోరేషన్‌చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి గత కొన్ని రోజులుగా నర్సంపేట నియోజకవర్గంలోని నల్లబెల్లిలో ప్రారంభమైన యాత్ర రెండవ విడత నెక్కొండకు చేరుకుంది. ఈసందర్బంగా మండలంలోని పెద్దకోర్పోల్, నాగారం, చిన్నకోర్పోల్ గ్రామాల్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో గత 70 ఏండ్ల పాలనలో ఎంత అభివృద్ది జరిగింది. మూడేళ్లలో జరిగిన అభివృద్ధి ప్రజలకు ఎంతవరకు అందాయనే లక్ష్యంతో యాత్ర చేపడుతున్నట్లు వివరించారు. అదే విధంగా పల్లెలో ఇంకా కావల్సిన పనులు ఏమిటి అనేటివి నేరుగా తెలుసుకునేందుకు పల్లెలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. సాయిరెడ్డిపల్లిలో బతుకమ్మలతో పెద్దికి మహిళలు నీరజానాలు పలికారు. అలాగే గ్రామంలో కలియతిరుగుతూ ప్రజల సమస్యలను అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమపథకాలపై ప్రజలను అడిగితెలుసుకున్నారు. నాగారం గ్రామా అభివృద్ధికి గాను రూ,40లక్షలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. దాంతో పాటు మహిళకమ్యూనీటిహాల్, దాంతో పాటు అధనంగా అలాగే గ్రామంలోని అంతర్గత రోడ్ల నిర్మాణానికి గాను మరికొన్ని నిధులు మంజూరు చేస్తానని అన్నారు. గ్రామంలో కుటిరపరిశ్రమలను నెలకోల్పోవటం కోసం మహిళ సంఘాల సభ్యులు ముందుకు వస్తే 25 లక్షల వరకు 35శాతం సబ్సిడితో ఇవ్వటానికి సిద్దంగా ఉన్నట్లు వివరించారు.

గ్రామాల అభివృద్దే ధ్యేయం

పెద్దకోర్పోల్ మీదుగా సాగిన యాత్ర ఆనంతరం నాగారం చేరుకుంది. ఈసందర్బంగా ఆయన మాట్లాడారు. మండలంలోనే అన్ని రంగాల్లో వెనుకబడిన గ్రామాలు నాగారం, చిన్నకోర్పోల్‌ను అభివృద్ధి చేస్తామని పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఎంపీపీ గటిక అజయ్‌కుమార్ అన్నారు. ప్రజలకు స్వచ్చమైన నీరు అందించడం కోసం మిషన్‌భగీరథ పథకం ప్రవేశపెట్టామని అన్నారు. అది మార్చి 31లోపు పూర్తి కావస్తుందని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వము చేయని అభివృద్ధి కెసీఆర్ సర్కార్ చేస్తున్న సంగతి మరిచిపోవద్దన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ గటిక అజయ్‌కుమార్, జిల్లాకోఅప్షన్‌మెంబర్లు అబ్దుల్‌నబీ, తన్వీర్, వైస్ ఎంపీపీ దొనికెన సారంగపాణి, మార్కెట్ కమిటిచైర్మన్ గుంటుక సోమయ్య, సర్పంచులు మెండె పద్మ, పరకాల భిక్షం, నాయకులు మారం రాము, వడ్డె సురేష్, తాటిపల్లి శివకుమార్, అంబాల రాంగోపాల్, బానోతు వాగ్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పెద్ది


జెండా అవిష్కరణ ఇస్తున్న పెద్ది

మనంతో పెద్ది ముఖముఖి..

ప్రశ్న; పల్లెప్రగతి ఎందుకోసం..?

పెద్ది; ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమపథకాలు పల్లెలో ఏమేరకు ప్రజలకు ఉపయోగపడుతున్నాయని నేరుగా తెలుసుకోవటం కోసామో పల్లెప్రగతి ప్రధాన ఉద్దేశ్యం. అలాగే గ్రామాల్లో ఇంకా మౌళికసదుపాయాలు తెలుసుకునేందుకు యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు.

ప్రశ్న; నియోజకవర్గంలో ఎన్ని రోజులు మీ యాత్ర సాగుతుంది..?

పద్ది; సుమారుగా 51 రోజులలో నియోజకవర్గంలోని 6మండలాల్లో పూర్తి చేయాలని నిర్ణయించుకున్నాం.

ప్రశ్న; యాత్రపట్ల ప్రజల స్పందన ఎలా ఉంది..?

పెద్ది; ప్రజలు ఎంతో అదరాభిమానాలు చూపిస్తున్నారు. బతుకమ్మలతో స్వాగతం పలుకుతూ నాకు ఎంతో ఉత్సహాన్ని నింపుతున్నారు. ప్రభుత్వంపై, కెసీఆర్‌పై పూర్తి నమ్మకం ఏర్పడింది, అందులోసందేహం లేదు.

ప్రశ్న; ఇప్పటి వరకు నియోజకవర్గంలో ఎన్ని కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేశారు..?

పెద్ది; ఇప్పటి వరకు సుమారు 2వందల కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి చేశాము. ఇంకా ప్రజల కోరిక మేరకు పనులు చేపట్టడానికి ప్రభుత్వం సిద్దంగా ఉంది.

ప్రశ్న; నియోజకవర్గాలో డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఎందుకు ప్రారంభం కావటం లేదు..?

పెద్ది; ఈ నియోజకవర్గంలో ప్రధానంగా ప్రతిపక్ష ఎమ్మెల్యే కావటంతోటే అభివృద్ధికి అటంకంగా మారింది. అదే మిగత నియోజకవర్గాలలో డబుల్‌బెడ్‌రూం ఇండ్లు పూర్తి కావస్తున్నావి. కేవలం స్థానిక ఎమ్మెల్యేతోటే ఇండ్లు జాప్యం జరుగుతున్నాయని ఆరోపించారు. అంతేగాక ఎన్నో అభివృద్ధి పనులకు టెండర్లు వేస్తూ అడ్డుగా నిలుస్తున్నారని అన్నారు. గతంలో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో రాష్ట్ర ఖజానాను గత ప్రభుత్వం దొచుకుందనే ఉద్దేశ్యంతోటే నిజమైన పేదలకే డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వలనే ఆలోచనతోటే ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

ప్రశ్న : 2019లో మీప్రభుత్వంపై ప్రజా తీర్పు ఏలా ఉండబోతుంది..?సర్వేలు మీకు అనుకూలంగా రావటం లేదు కదా.?

పెద్ది; మూడు సంవత్సరాలలో 33 పథకాలు ప్రవేశపెట్టిన ఘనత మాప్రభుత్వానిది. అందులో ఆడబిడ్డలకు పెద్దన్నలాగా కళ్యాణలక్ష్మి, కులవృత్తులు సజీవంగా ఉండటం కోసం గొల్లకుర్మలకు గొర్రెలు, నాయిబ్రహ్మణులకు, చేనేత ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో పథకాలు ప్రవేశపెటుతున్నామని అన్నారు. 2019 మాదే ప్రభుత్వం అందులో ఏలాంటి సందేహం లేదు. అంతేగాక నర్సంపేట నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో గులాబి జెండా ఎగరబోతుందని జోష్యం చెప్పారు. సర్వేలు దొంగ సర్వేలు అని వాటిని నమ్మవల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే లేక అభివృద్ధి జరగటం లేదనే బాధలో ప్రజలున్నారని అన్నారు. ప్రజలు కెసీఆర్‌కు బ్రహ్మరథం పట్టనున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు తప్పుడు సర్వేలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అవి మానుకోవాలని హితువుపలికారు.

యువత శిక్షణా శిబిరాలను

సద్వినియోగం చేసుకోవాలి

– మహబూబాబాద్ జిల్లా ఎస్పీ నంద్యాట కోటిరెడ్డి


మాట్లాడుతున్న జేసీ దామోదర్‌రెడ్డి

గూడూరు,మనంన్యూస్: ఏజెన్సీ మండలాలైన గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన యువతకు మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన 2కేరన్ కార్యక్రామానికి జిల్లా జేసీ దామోదర్‌రెడ్డి, ఎస్పీ కోటిరెడ్డిలు ముఖ్యఅతిధులుగా హజరయ్యారు. మండల కేంద్రంలోని అంబేద్కర్‌సెంటర్ నుండి బ్రహ్మణపల్లి వరకు 2కే రన్ సాగింది అనంతరం గెలుపొందిన వారికి ప్రోత్సహాక బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి భూక్య భీంసాగర్, రెండో బహుమతి అశోక్ సీతానాగారం, మూడో బహుమతి జక్కుల రాజు లు గెలుచుకున్నారు. గెలుపొందిన వారికి జేసీ, ఎస్పీ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చెల్పూరి వెంకన్న, తహశీల్దార్ ఎంఏ రాజు, ఎంపీడీఓ సురేందర్, సీఐ రమేష్‌నాయక్, ఎంఈఓ చీర బిక్షపతి, ఏఓ రాకేష్, ఎస్సై ఎస్‌కె.యాసీన్, రామారావు, వివిధ శాఖల అధికారులు, యువకులు పాల్గొన్నారు.


2కే రన్‌ను ప్రారంబిస్తున్న జేసీ, ఎస్పీ

దొంతికి ఘనస్వాగతం పలికిన బందంపల్లి వాసులు


దొంతికి డప్పువాయిద్యాలమద్య స్వాగతిస్తున్న ప్రజలు

దుగ్గొండి, జనవరి 4, మనం న్యూస్ : గ్రామీణ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం ఎల్లవేలలా కృషి చేస్తానని అందుకు అభివృద్ది పనులకై నిధులకోసం ప్రభుత్వంతో పోరాడుతానని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి. మాధవరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బందంపల్లి గ్రామంలోని స్మశానవాటిక పనులకు శంఖుస్తాపనకై ఆయన ముఖ్యా థిదిగా విచ్చేసారు. ఇందుకుగాను బందం పల్లి గ్రామవాసులు దొంతిని డప్పుకళాకారుల వాయిధ్యాలు,మహిళా కోళాటాల నడుమ కోళాహళంతో అయన్ని గ్రామంలోకి స్వాగతించి స్మశాన పనులనకు శంకుస్థాపన చేయించుకున్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్లే దొంతిని చర్చికి సంబందించిన ఫాస్టర్ ఉండేగదిని,కాంఫోండ్ వాల్‌ను నిర్మించేందుకు ఫండ్‌ను క్రిష్టియన్ వారు కోరిన మేరకు అట్టిపనులను చేస్తానని వారికి ఆయన హామీ ఇచ్చారు.అదేవిధంగా అంబేద్కర్ భవన నిర్మాణం కావాలని యువకులు కోరగా వారికి కూడా సాంక్షన్ చేస్తానని ఆయన అన్నారు.ఉపాధీహామీలో భాగంగా రూ. 10లక్షలతో అన్నిహంగులతో కూడిన స్మశానవాటికను దొంతి ప్రారంబించినందుకుగాను గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోరెడ్డి సుభద్ర, యంపిటిసి ఒడ్డెపెల్లి పూలమ్మ, యంపిడిఓ గుంటి.పల్లవి, యల్.భాస్కర్, యండి. ఖాజామైనోద్దీన్, కాంగ్రేస్‌పార్టీ మండలాధ్యక్షుడు తోకల.శ్రీనువాసరెడ్డి, శంకేషి కమళాకర్, లంక మురళీధర్, ఎస్సీ సెల్ మండలఅధ్యక్షుడు మాదాసి సాంబయ్య, యూత్ అధ్యక్షుడు కొల్లూరు.రాజు, పల్లె.రమేష్, బండారి.రమేష్, కూస.రాజు, పిండి.కుమారస్వామి, సింగతి.రాజన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.


స్మశాన వాటిక శిలాపలకం ఆవిష్కరిస్తున్న దొంతి.

టీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- మాది ప్రజల ప్రభుత్వం
- త్వరలోనే మోడికుంట ప్రాజెక్టు పనులు
- వచ్చే ఖరీఫ్ సీజన్‌కల్లా రైతు అకౌంట్‌లో రూ.4000లు జమ

వెంకటాపురం(నూగూరు), జనవరి 4(మనం న్యూస్)ః ప్రస్తుత టీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమౌతుందని ఖమ్మం ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ అన్నారు. గురువారం మండల పర్యటనకు వచ్చిన ఆయన స్థానిక ఆర్ అండ్ బీ అతిధిగృహం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట నిలుపుకునే వ్యక్తి అని కొనియాడారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. బిడ్డ తల్లి కడుపులో పురుడుపోసుకున్న దగ్గరి నుంచి తల్లికి పోషకాహారం అదించడంలో, ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ అయితే రూ.12000లు, చదువుకునేందుకు రెసిడెన్సియల్ స్కూల్స్, వివాహం చేసుకుంటే కళ్యాణలక్ష్మి ద్వారా రూ.75,116లు ఇస్తున్నది టీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని వివరించారు. అన్ని వర్గాల ప్రజలకు కులాల ప్రాతిపదికన వారికి చేయూతను అందించే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా అమలు కానటువంటి అద్భుతమైన రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఈ యేడాది జనవరి 1వ తేదీ నుండి అమలు చేసిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. దేశంలో ఇది అత్యంత అద్భుతమైన కార్యక్రమమని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం ప్రత్యేకంగా రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేసిన ఘనత టీఆర్ ఎస్ ప్రభుత్వానిదేనని వివరించారు. మండలంలోని పాలెం వాగు ప్రాజెక్టు ప్రారంభమైనా, కాలువల నిర్మాణంలో ప్రస్తుత కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఆ కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టించి మరో కాంట్రాక్టర్‌తో పనులు త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వాజేడు మండలంలోని మోడికుంట ప్రాజెక్టుకు సంబందించి కేంద్ర పర్యావరణ అనుమతులు అన్నీ లభించాయని, పనులు త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. అదేవిధంగా కొప్పుసూరు సమీపంలోని గుండ్లవాగు ప్రాజెక్టు పరిశీలనకు ఎక్స్‌పర్ట్ కమిటీ వేసి రైతులకు సాగునీరు అందేలా కృషిచేస్తున్నామని చెప్పారు. ఆయకట్టు చివరి రైతుల వరకు సాగునీరు అందేందుకు టీఆర్‌ఎస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. వెంకటాపురం మండలకేంద్రం నుంచి మరికాల, ఏడుజెర్లపల్లి, వాజేడు మీదుగా గుమ్మడిదొడ్డి వరకు రూ.60 కోట్ల వ్యయంతో రెండు వరుసల రహదారి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, పాలనా పరమైన అనుమతులు మరో వారం రోజుల్లో వస్తాయని తెలిపారు. వెంకటాపురం మండలంలో అంతర్గత రహదారుల నిర్మాణానికి రూ. రెండు కోట్లు నిధులు మంజూరైనాయని తెలిపారు. ఈ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. భూపాలపల్లి జిల్లాలోనే సీడీపీ నిదులు వెంకటాపురం మండలానికి అత్యధికంగా వచ్చాయని వివరించారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ

హుందా రాజకీయాలు చేయాలి... విద్వేషాలు రెచ్చగొట్టొద్దు.....

ప్రతిపక్షాలు హుందా రాజకీయాలు చేయాలి తప్ప, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టొద్దని ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ హితవు పలికారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకోవడం, భూ వివాదాలను ప్రోత్సహించడం సరికాదన్నారు. మండల పరిధిలోని మరికాల పంచాయితీకి చెందిన కొందరు బీసీ వర్గాల వారిని కాంగ్రెస్ నాయకులు మాయమాటలు చెప్పి భూములు ఇప్పిస్తామని మోసగిస్తున్నారిని ఆయన ఆరోపించారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు పోరాటాలు చేస్తే స్వాగతిస్తామని, వ్యక్తిగత దూషణలకు, ఆరోపణలకు పాల్పడటం సరియైన పద్ధతి కాదన్నారు.

వారం రోజుల్లో మంత్రి తుమ్మల పర్యటన....

వెంకటాపురం, వాజేడు మండలాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభం, పూర్తయిన పనులను ప్రారంభించేందుకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు వారం రోజుల్లో రానున్నట్లు ఎమ్మెల్సీ బాలసాని తెలిపారు. వెంకటాపురం మండల కేంద్రంలో నిర్మించిన మార్కెట్‌యార్డు గోదాములు, మరికాలలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, కస్తూరిబా గాంధి స్కూల్‌కు సంబంధించిన హాస్టల్ భవనాల నిర్మాణాల శంకుస్థాపనలు, వాజేడులో కస్తూరిభా స్కూల్‌కు సంబంధించిన హాస్టల్ భవనాల శంకుస్థాపన, మండపాక వద్ద టూరిజం రెస్టారెంట్‌కు శంకుస్థాపన, వాజేడు ప్రభుత్వ ఐటీఐ భవనాలు, వాజేడు మార్కెట్ గోదాములుతో పాటు పేరూరులో కో ఆపరేటివ్ బ్యాంకు ప్రారంభోత్సవం, భువనపల్లిలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డీసీఎమ్మెస్ చైర్మన్ యగ్గడి అంజయ్య, డీసీసీబీ డైరెక్టర్, సొసైటీ చైర్మన్ గూడపాటి శ్రీనివాసరావు, ఎంపీపీ ఎట్టి ఝున్సీలక్ష్మీభాయి, నూగూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్య, వేల్పూరి లక్ష్మీనారాయణ, గంపా రాంబాబు, మురళిబాబు, విక్రాంత్, ఎల్లయ్య, బత్తుల సాయిదేవి, బత్తుల శ్రీనివాసరావు, పెనుమల్లు కృష్ణారెడ్డి, బాలసాని ముత్తయ్య, జాగర శివాజీ యాదవ్, మన్నెం నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి వినతుల వెల్లువ..

మండల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణకు మండలంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. ఏడు నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటూ గ్రామపంచాయితీ కార్మికులు ఆయనకు విన్నవించారు. గతంలో పాత ఖమ్మం జిల్లాలో ఉన్నప్పుడు తమకు నెలకు రూ.5500లు వేతనం చెల్లించే వారని, భూపాల్‌పల్లి జిల్లాలో కలిసిన తర్వాత వేతనం రూ.3900లు మాత్రమే చెల్లించారని, ఏడు నెలలుగా అవి కూడా చెల్లిం చటంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఆదివాసీలకు న్యాయం చేయాలని, లంబాడీలకు ఏజెన్సీ సర్టిఫికెట్లు ఇవ్వకుండా చూడాలని, వారిని ఎస్టీ జాబితా నుంచి తొలగించేలా కృషిచేయాలని వినతిపత్రం అందజేశారు.


బాలసానికి వినతిపత్రం ఇస్తున్న ఆదివాసీ నాయకులు

అభ్యసనాభివృద్ధి కార్యక్రమాలపై తనిఖీ



తనిఖీలు చేస్తున్న మానిటరింగ్ అధికారులు

ఏ టూ ర ు నాగారం జనవరి 4: మనం న్యూస్: ఏటూరునాగారం, కన్నా యిగూడెం మండ లాలలో పలు పాఠశాలలో జరుగుతున్న నూతన విద్యావిధాన అభ్యసనాభివృద్ధిపై రాష్ట్ర స్థాయి మానిటరింగ్ సభ్యులు తనిఖీలు నిర్వహించారు. కన్నాయిగూడెం మండలంలోని చింతగూడెంలోని ప్రాథమిక పాఠశాల, ముప్పనపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఏటూరునాగారంలోని ఆకులవారి ఘనపురం లోని కస్తూరిబా గాందీ బాలికల పాఠశాల, మండల కేంద్రంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలను రాష్ట్ర స్థాయి మానిటరింగ్ సభ్యులు శ్యాం సుందరాచార్యులు, మంగపేట మండల విద్యాశాఖాధికారి లకావత్ రాజేష్, ఏటూరునాగారం ఎంఈవో అనంతుల సురేందర్‌లు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రారంభ పరీక్షలో విద్యార్థులు చూపిన ప్రతిభ ఆదారంగా తయారు చేసిన గ్రూపులు, అనంతరం 60రోజులు నిర్వహించినతరగతుల అనంతరం అంత్య పరీక్ష నిర్వహణ, విద్యార్తుల ప్రతిభ రికార్డును పరిశీలించారు. అంతే కాకుండా విద్యార్తుల వ్యక్తిగత రికార్డులు, ఉపాద్యాయుల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదే విదంగా పాఠశాలలో నిర్వహించిన ఎఫ్-ఏ 1, 2, 3, పరీక్షల రికార్డులను, ఎస్-ఏ 1 పరిక్షల రికార్డులను ప్రగతిని సమీక్షించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాల భౌతిక వనరులను పరిశీలించారు. విద్యార్థుల బ్యాగుల బరువును పరిశీలించి నిబందనకు లోబడి బరువు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు.

అంధ విద్యార్థులకు పరికరాలు పంపిణీ

కొత్తగూడ,మనం న్యూస్: 209 వ లూయి బ్రెయిలీ జయంతిని పురస్కరించుకొని ప్రపంచ వికలాంగుల దినోత్సవం సంధర్బంగా గురువారం మండల కేంద్ర ంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో అంధ విద్యార్థులకు పరికరాలను వైస్ ఎంపిపి పూల యాదగిరి అందచేశారు.ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులమని అధైర్యపడకుండా విద్యను అభ్యసించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఇవో గుమ్మడి లక్ష్మినారాయణ,హెచ్ ఎం ఇ లక్ష్మినర్సు,ఐఇఆర్‌పిలు శ్రీనివాస్,జమున తదితరులు పాల్గోన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆశయ సాధనకు కృషి చేయాలి

కేసముద్రం, జనవరి 4, మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ ఆశయ సాధనకు అనుగుణంగా ఉపాధ్యాయులు పాఠశాలల, విద్యార్థుల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఎంపిపి కదిర రాధిక అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎంపిపి కదిర రాదిక, డిఈఈబి సెక్రెటరీ నల్ల లింగయ్య, ఎంఈఓ బోనగిరి నర్సింహరావు, పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బిల్లిపెల్లి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా పిఆర్‌టియు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఎంపిపి మాట్లాడుతూ ఉపాద్యాయులు అంకిత భావంతో పని చేసి విద్యార్దులను తీర్చిదిద్దాలని అన్నారు. రాష్ట్ర అసోసియేట్ అద్యక్షులు బిల్లిబెల్లి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ డిఎస్సీ నియామకాల కంటే ముందుగా ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని కోరారు. గత మూడు సంవత్సరాలుగా బదిలీలు, పదోన్నతులు చేపట్టక పోవడంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో మండల శాఖ అద్యక్షులు బీరం జనార్ధన్ రెడ్డి, ప్రధానకార్యదర్శి గజ్జెల విజయ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శులు అజ్మీర సోమాని నాయక్, మార్కెండేయ, జిల్లా బాద్యులు శ్రీదర్,పత్తి వీరస్వామి, శ్రీనివాసచారి, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, లావణ్య, మండల బాధ్యులు పాశికంటి శ్రీనివాస్, కుమార్, పూర్ణచందర్, దామెర అనిత, శోభారాణి, రజిత, కృష్ణయ్య,కిరణ్‌రెడ్డి, ప్రధానోపాద్యాయులు కొత్త జగన్మోహన్ రెడ్డి, విజయ సుశీల, పి.వెంకటరెడ్డి, ముస్లీద్దిన్, రవీందర్, సర్పంచ్ యాకూబ్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పిఆర్‌టియు క్యాలెండర్, డైరీ ఆవిష్కరిస్తున్న దృశ్యం

పెద్దపల్లి రైలుకు వెళ్తే చర్యలు తప్పవు

కేసముద్రం, జనవరి 4, మనం న్యూస్ : మండలంలోని వివిద ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే కొంత మంది ఉపాద్యాయులు మంగళ, శుక్రవారములలో పాఠశాలలను 3 గంటలకే మూసి వేసి పెద్దపల్లి రైలుకు వెళుతున్నట్టు తన దృష్టికి వచ్చిందని, ఇక నుండి పెద్దపల్లి రైలుకు వెళ్లిన ఉపాద్యాయులపై చర్యలు తప్పవని ఎంపిపి కదిర రాధిక హెచ్చరించారు. గురువారం మండల కేంద్రలోని లక్ష్మీసాయి గార్డెన్ నందు మండల విద్యాశాఖాదికారి బోనగిరి నర్సింహరావు అద్యక్షతన సర్పంచ్,ఎంపిటిసి,ఎస్‌ఎంసి చైర్మన్‌తో పాటు ప్రధానోపాద్యాయులకు ఒక రోజు మండల స్దాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానకి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిపి రాధిక మాట్లాడుతూ మండలంలోని వివిద ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాద్యాయులు 3 గంటలకు పాఠశాలలకు తాళాలు వేసి పెద్దపల్లి రైలుకు వెళుతున్నట్లు తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు. పెద్దపల్లి రైలుకు వెళ్లవద్దని గతంలో రెండు సార్లు చెప్పానని ఇక సహించే ప్రసక్తే లేదని, పెద్దపల్లి రైలుకు వెళ్లిన వారిపై చర్యలు తీసుకుంటానని అన్నారు. పాఠశాలల్లో ఎస్ఎంసిల పాత్ర కీలకమైనదని, ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి తప్పని సరిగా ఎస్ఎంసిల తీర్మాణం తీసుకోవాలని అన్నారు.సమావేశానికి చాలా మంది ఎస్ఎంసి చైర్మన్‌లు హాజరు కాలేదని అందరూ హాజరయ్యేలా కృషి చేయాలని అన్నారు. పాఠశాలల ఆవాస ప్రాంతంలోని ప్రజాప్రతినిదులు, విద్యావేత్తల సహకారం తీసుకుని పాఠశాలలో విద్యార్దుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని, సమావేశాలకు వారిని ఆహ్వానించాలని ఎంపిపి రాధిక తెలిపారు. ఎంఈఓ నర్సింహరావు మాట్లాడుతూ ఎస్ఎంసి సభ్యులు తరచూ పాఠశాలను సందర్శించి పాఠశల అభివృద్ధికై సలహాలు, సూచనలు చేయాలని, అభివృద్ధి ప్రణాళికల్లో పాలుపంచుకోవాలని అన్నారు. ఆర్‌పి కొత్త జగన్మోహన్ రెడ్డి మాట్లా డుతూ పాఠశాలలపై విద్యార్దుల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలని, అందరి సమిష్టి కృషితో పాఠశాలలను అభివృద్ధి పరచాలని, ప్రభుత్వ బడుల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేసముద్రం స్టేషన్ సర్పంచ్ అల్లం రవు మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేసి విద్యార్థులను తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు డాక్టర్ కుమార స్వామి, రిసోర్స్ పర్సన్లు కొత్త జగన్మోహన్ రెడ్డి, ఆర్.మల్లిఖార్జున్, జిల్లా పరీక్షల బోర్డు కార్యదర్శి నల్ల లింగయ్య, వివిద పాఠశాలల ప్రధానో పాద్యాయులు విజయ సుశీల, పూజరి వీరయ్య, సర్పంచ్ డాక్టర్ ఊకంటి యాకూబ్‌రెడ్డి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ ఖాదర్, కంప్యూటర్ ఆపరేటర్ బిక్షపతి,ఐఈఆర్‌డి వెంకటరమణ, ఉపేందర్ తో పాటు సిఆర్‌పిలు నేరెళ్ల పద్మ, స్వాతి, సరిత, నాగవాణి,మురళి,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి రాధిక

మూఢనమ్మకాల అవగాహన నిర్మూలనపై అవగాహన

చిట్యాల, జనవరి 4, మనం న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక సువిద్య డిగ్రీ కళాశాలలో గురువారం మూడనమ్మకాల నిర్మూళన మానవ విలులు. విద్యార్థులపై సినిమాలు, టివిలు, సీరియల్లు, విద్యార్థులపై ప్రబావము అనేఅంశం పై విద్యార్థులకు సెమినార్ నిర్వహించటం జరిగిందని ప్రిన్సిపాల్ మురాల తిరుపతి తెలిపారు. ఈ మూఢనమ్మకాల నిర్మూలన కార్యక్రమాన్ని సైంటిఫిక్ పెడరేషన్ రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల సుమన్ హారయిన అనంతరం మాట్లాడుతూ మనకు స్వాంతంత్ర్యం సిద్ధించి 70 వసంతాలు అయానా దేశంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో గణనీయమైన బారినపడి తమమానధన ప్రానాలు కోల్పోతున్నారునాత్యం గల్లీనుంచి డిల్లీ వరకు మంత్రాలు,తంత్రాలు ఉన్నాయని బాబాలు నమ్మించి సొమ్ము చేసుకుంటున్నారని దీనికి వ్యతిరేఖంగా ప్రతివిద్యార్థి నేర్చుకున్నటువంటి పాఠాన్ని తమజీవితంలో ఎదుగుదలకు ఉపయోగించుకుని ఉన్నత స్థాయిలకు ఎదగాలని సుమన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వేరోస్ అధికార ప్రథినిది పెండ్యాల రవిందర్,ఎస్ఎస్ఎఫ్ మొగుళ్ళపల్లి మంలడ అద్యక్షులు రమేష్,లెక్చరర్స్ మాస రాజయ్య, శ్రీనివాస్, రాజేందర్, రాజు, శ్రీకాంత్, వేణు, శివ కుమార్, స్వామి, జాన్సీరాణి, ప్రేమలత, పాల్గొన్నారు.

స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

కొత్తగూడ, మనం న్యూస్ : స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలని తహసీల్దార్ ఉప్పలయ్య అన్నారు.స్వామి వివేకానంద 155 వజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఎబివిపి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జూనియర్ కళాశాల విద్యార్థులకు క్రీడలను నిర్వహించారు.ఈ క్రీడలను ఆయన గురువారం స్థానిక మైదానంలో ప్రారంభించి మాట్లాడారు.క్రీడలతో పాటు చదువులో రాణించాలని విద్యార్థులకు సూచించారు.పదవ తరగతి విద్యార్థులకు ఉపన్యాస పోటీలు,వ్యాసరచన,ఇంటర్ బాలికలకు ముగ్గులు, కబడ్డి, రన్నింగ్, బాలురకు కబడ్డి, ఖోఖో క్రీడలు నిర్వహించడంతో పాటు వివేకానంద జీవితం ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఇలాసాగరం వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం పాపాయ్య, ఎబివిపి రాష్ట్ర నాయకుడు బోడ నవీన్ నాయక్,మండలనాయకులు మల్లెల మహెష్, గుగులోతు విజయ్, ఐతభాస్కర్, వెంకన్న, నవీన్, సోమేష్‌రాజేష్, మునేష్, మాధురి, అనూష, సంధ్య, ప్రవళిక, నవ్య లతో పాటు పలువురు పాల్గొన్నారు.

సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా స్దాయి క్రికెట్ పోటీలు

కేసముద్రం, జనవరి 4, మనం న్యూస్ : సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని కేసముద్రం మండల కేంద్రంలో ఈ నెల 8వ తేది నుండి క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు అల్లం నిరంజన్, తోట అఖిల్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జిల్లా లోని క్రికెట్ క్రీడాకారుల నైపుణ్యం వెలికి తీసేందుకు జిల్లా స్దాయి క్రికెట్ పోటీలను నిర్వహించనున్నట్లు నిరంజన్, అఖిల్ తెలిపారు.

రాష్ట్ర మైనార్టీ కమీషన్ సభ్యుడిగా బొమ్మల కట్టయ్య

ఏటూరునాగారం, జనవరి 4, మనం న్యూస్ : ఉమ్మడి రాష్ట్ర అంబేడ్కర్ యువజన సంఘం సలహాదారునిగా 55 సంవత్సరాలు దళిత ఉద్యమంలో పని చేసినందుకు ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర మైనార్టీ కమీషన్ సభ్యుడిగా కరీమాబాద్‌కు చెందిన దళిత రత్న జాతీయ బుద్దిస్టు సొసైటీ కార్యద ర్శి బొమ్మల కట్టయ్యను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు అధికారికంగా ఉత్తర్వులు బుదవారం జారీఅయ్యాయి. కట్టయ్య దాదాపు 50 ఏళ్లుగా దళిత ఉద్యమంలో, 40 ఏల్లుగా బుద్దిస్టు సొసైటీ ఆప్ ఇండియా జాతీయ కార్యదర్శిగా వ్యవహరించి బౌద్ద దర్మ ప్రచారాన్ని నిర్వహించాడన్నారు. రాష్ట్ర మైనార్టీ కమీషన్ సభ్యుడిగా నియామకంకు సహకరించిన ఉప ముఖ్య మంత్రి కడియం శ్రీహరికి, అదేవిదంగా బుద్ద వనం ప్రాజెక్టు స్పెషల్ ఆఫీసర్ మల్లెపల్లి లక్ష్మయ్యలకు అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా కో కన్వీనర్ దుర్గం రాస్వామి, డివిజన్ కార్యద ర్శి ఎండి. అమ్జత్ ఖాన్, సబ్ డివిజన్ కార్యదర్శి ఎంపెల్లి ముత్తయ్య మండల కన్వీనర్ వావిలాల రాంబాబు, మండల నాయకులు గోగు సమ్మయ్య, వావిలాల పోషయ్య, కొండగొర్ల రాంబాబు, గ్రామ కమిటీ అద్యక్షుడు కొండాయి రమేష్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

జయ్యారం గ్రామంలో క్షేత్ర దినోత్సవం



పసుపు వంగడాన్ని పరిక్షిస్తున్న శాస్త్రవెత్తలు

చిన్నగూడూరు, జనవరి 4, మనం న్యూస్ : మండలంలోని జయ్యారం గ్రామంలో ఫొపెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం-మల్యాల వారి ఆధ్వర్యంలో క్షేత్ర దినోత్సవం స్థానిక రైతు వల్లూరి వెంకటరెడ్డి వ్యవసాయ కేంద్రంలో పసుపు రకము-రాజేంద్రసోనాలి పంటపై అవగాహన సదస్సు నిర్వహించారు. గురువారం మండలంలోని జయ్యారం గ్రామంలోని వల్లూరి వెంకటరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో క్షేత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్త వంగడం రాజేంద్ర సొనాలి పసుపు రకముపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సమావేశానికి రైతు చెన్నారెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సుకు ముఖ్యఅతిథిగా డి.డి. స్పెసెస్ లింగప్ప,ప్రోగ్రాం కోఆర్డినేటర్ స్వర్ణ కుమారి,ఆత్మా చైర్మన్ వల్లూరి కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సదస్సులో సరళ కుమారి మాట్లాడుతు రైతులు కొత్త నూతన పద్దతిలో ఆధునిక పద్దతులను ఎన్నుకొని వ్యవసాయం చేస్తే ఆధిక ధిగుబడి సాధించవచ్చని అన్నారు. రాజేంద్రసోనాలి అనే పసుపు రకంతో రైతులకు తక్కువ పెట్టుబడితో తక్కువ కాలంలోనే పంట చేతికి వస్తుందని వారు అన్నారు.ఈ రకానికి రైతుకు ఒక ఎకరానికి 3-4 క్వింటాల విత్తనం సరిపోతుందన్నారు.బోదే పద్దతిలో డ్రిప్పుతో సాగుచేసుకోవాలి,ఎకారాకు,200 క్వింటాల్ల దిగుబడి వస్తుందన్నారు.ఈ సమావేశంలో రైతులు వారి అనుభవాలను పంచుకున్నారు.అనంతరం గ్రామానికి చెందిన వల్లూరి వెంకటరెడ్డి పసుపు పంటను కెవికె శాస్త్రవెత్తలు సందర్శించారు. రైతు సొనాలి పంటను చూసి రైతును అభినందించారు. ఈ కార్యక్రమంలో శాసత్రవెత్తలు రాములమ్మ, చైతన్య కిషోర్, సునిల్, ఉద్యానవన అధికారులు రాకేష్, సుహాసిని, ఏఈవో అంకుష్, రైతులు, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ నాయకులకేనా ఎస్సీ కార్పొరేషన్ రుణాలు

వైఎస్సార్‌సీపీ

నర్సంపేట, జనవరి 4 మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజకీయపక్షపాతం లేకుండా ఎస్సీలందరికి ఎస్సీ కార్పొరేషన్ రుణాలు ఇస్తామని ప్రకటిస్తుంటే టిఆర్ఎస్ నాయకులంతా పార్టీకి చెందిన టిఆర్ఎస్ కార్యకర్తలకే ఇస్తున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్రయూత్‌ప్రధాన కార్యదర్శి బూర సుమన్ ఆరోపించారు. నర్సంపేటలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఆర్దిక సంవత్సరం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సుమారు 100 మందికి సబ్సిడీ లోన్లు మంజూరైతే ఈ రుణాలను నిరుపేదలైన దళిత లబ్దిదారులకు ఇవ్వకుండా రాష్ట్ర సివిల్‌సప్లైయ్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఆయన అనుచరులకు మాత్రమేరుణాలు ఇప్పించాడని ఆయన ఆరోపించారు. గ్రామసభల్లో తీర్మాణాలు చేయకుండానే అన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకుని వారికి రుణాలు ఇప్పించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ఎస్సీ కార్పొరేషన్ రుణాలను తప్పకుండా అర్హులైన వారికే రుణాలు ఇపించాలని ఆయన డిమాండ్ చేశారు.



ఈకార్యక్రమంలో బర్ల ప్రశాంత్, కేశపాక అశోక్, పూజారి రాజు, బలభద్ర రవిందర్, ఎండి రహీం, తోట అశోక్, ఎండి ఆక్బర్, వై. రాజు, ఎండి శుఖర్, అజాద్‌లు పాల్గొన్నారు.

జయముఖీలో విద్యార్థుకు సర్టిఫికెట్ కోర్సులో శిక్షణ



నర్సంపేట, జనవరి 04 మనం న్యూస్ : నర్సంపేట డివిజన్‌లోని జయముఖీ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ విద్యార్థులకు కంప్యూటర్ సైన్స్ ఇసీఇ 3వ ఏడాది చదువుతున్న విద్యార్దులకు సెల్స్‌ఫోర్స్ ఎషియన్‌షియల్ ఫర్ బిజినెస్ స్పెషలిస్టు సర్టిపికేషన్ కోర్సులపై ఐదు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్దులకు ఐదు రోజుల శిక్షణ ఇస్తున్న ట్రైనర్ భవేష్‌కుమార్ జ్యోఫియుస్ మాట్లాడుతూ విద్యారుడ్డలకు ఆమేజాన్, ఫ్లిప్‌కాట్, బ్యాంక్స్ రంగాలలో ఉద్యోగాలు లభించనున్నట్లు తెలిపారు. విద్యార్దులకు నూతన అంశాలపై సర్టిఫికేషన్ కోర్సులపై శిక్షణ ఇప్పించడం ద్వారా ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని కళాశాల సంయూక్త కార్యదర్శి టివిఆర్ఎన్ రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో రంగయ్య, ప్రిన్సిపాల్ లోక్‌నాథరావు, శ్రావన్‌కుమార్‌లతో పాటు పలువురు ఆధ్యాపకులు పాల్గొన్నారు.

కార్మికులు ఇన్సురెన్స్ స్కీంను సద్వినియోగం చేసుకోవాలి

పరకాల క్రైమ్, జనవరి 4, మనంన్యూస్ : ప్రభుత్వం అనుమతి పొందిన వివిధ వ్యాపార సంస్థల్లో పనిచేసే కార్మికులు ప్రభుత్వం అందించే ఉచిత భీమా స్కీంను సద్వినియోగం చేసుకోవాలని కార్మికశాఖ పరకాల అధికారి రాకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరకాల పరిధిలోని శాయంపేట, ఆత్మకూర్, దామెర, రాయపర్తి, వర్గన్నపేట, పరకాల భవన నిర్మాణశాఖ కార్మికులు ట్రాన్స్‌పోర్ట్, నాన్ ట్రాన్స్‌పోర్ట్ ఆటో డ్రైవర్ల, రెగార్డ్‌లు వర్కింగ్ జర్నలిస్టులు ప్రభుత్వం ఉచితంగా 5 లక్షల ప్రమాదభీమా స్కీంను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఈ పథకంను 2015 ఆగస్టు 22న అమల్లోకి తీసుకువచ్చిందని తెలంగాణ రాష్ట్రంలో పనిచేసే కార్మికులందరికి ఈ సదుపాయం వర్తిస్తుందని 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వయస్సుల కార్మికులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని అన్నారు.అదేవిధంగా భీమా పరిధిలోకి వచ్చే ప్రమాదాలు నీల్లలో మరిణించడం, అగ్ని ప్రమాదం, విషప్రయోగాలు, పిడుగుపాటు, కరెంట్‌షాక్, పాము కాటు, తేళ్ల కాటు, జంతువుల దాడిలతో మరిణిస్తే కార్మికులకు ఈ భీమా వర్తిస్తుందని తెలిపారు.

నేడు సీపియం కార్యకర్తల సమావేశం

పరకాల టౌన్, జనవరి 4, మనంన్యూస్ : నేడు సీపియం కార్యకర్తల సమావేశాన్ని పట్టణంలోని మయూరి గార్డెన్‌లో నిర్వహించనున్నట్లు సీపియం మండల కార్యదర్శి నక్క చిరంజీవి ఒక ప్రకనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి వెంకన్, జిల్లా కార్యదర్శి చుక్కయ్య, కార్యవర్గ సభ్యులు రంగయ్య, పాల్గొన సందర్భంగా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశం విజయవంతం చేయాలని తెలిపారు.

ఎల్‌బీ కళాశాలను సందర్శించిన శ్రీచరణ

కళాశాల ప్రిన్సిపాల్ అరుణ డీహెచ్ రావు

కెయు క్యాంపస్, జనవరి 4, మనంన్యూస్: వరంగల్ లాల్‌బహదూర్ కళాశాలను ఎన్‌సిసి 10వ తెలంగాణ బెటాలియన్ ఆఫీషియేటింగ్ కమాండింగ్ ఆఫీసర్ మేజర్ వి.శ్రీచరణ గురువారం సందర్శించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డిహెచ్ రావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఫిబ్రవరి 10,11వ తేదీలలో, మార్చి 3,4వ తేదీలలో ఎన్‌సిసి బి, సి సర్టిఫికేట్ ఎగ్జామ్స్ నిర్వహణ కోసం కళాశాలలోని గ్రౌండ్, తరగతి ఇతర వసతులను, వివిధ రకాల ఎన్‌సిసి పరీక్షలకు అనుకూలమైన లే-అవుట్ పద్దతులను ఆయన మార్కింగ్ చేశారు. పాత వరంగల్ జిల్లా ఎన్‌సిసి బి,సి సర్టిఫికేట్ పరీక్షలు పైతేదీలలో ఎల్‌బి కళాశాలలో జరుగుతాయని, ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారని చెప్పారు. కళాశాల చేరుకున్న సందర్భంలో ఎన్‌సిసి ఆర్మీ బాయ్స్ ఆధ్వర్యంలో గౌరవ వందనం స్వీకరించారు.

ఎన్‌సిసి విభాగాలను కూడా సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ శ్రీచరణతోపాటు 10వ తెలంగాణ బెటాలియన్ సుబేదార్ మేజర్ యశ్వంత్ సిగారే, జెసిఓ సంజయ్ పర్బానే, హవల్దార్ రోహిత్, విజయ్ గైఖ్వాడ్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.పద్మనాభరావు, లెఫ్టినెంట్ డాక్టర్ ఎం.సదానందం, డి.శ్వేత, ఎన్‌సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంపై కలెక్టర్ సమీక్ష

ఖానాపురం, జనవరి 4, మనంన్యూస్: మండలంలోని 9గ్రామాలలో, ఆయా తండాలలోని మరుగుదొడ్ల నిర్మాణాలపై సమీక్ష సమావేశంను మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎంపిపి ఆద్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు వరంగల్ రూరల్ జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ కాట ఆమ్రపాలి పాల్గొననున్నట్లు ఎంపిడిఓ శాంకరీ తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అదికారులు, ప్రజాప్రతినిదులు, సకాలంలో హాజరుకాగలరని ఆమె తెలిపారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నోటుపుస్తకాల పంపిణి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మనంన్యూస్ : దంతాలపల్లి లయన్స్‌క్లబ్ సభ్యులు లయన్ శ్రీబండి రాము గారి జన్మదినం సందర్భంగా పెద్దముప్పారం లో అమ్మ ఒడి అనాధ ఆశ్రమంకు త 50 కేజీల బియ్యం, పిల్లలకు నోటుపుస్తకాలు, పెన్నులు, పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ దంతాలపల్లి శాఖ అధ్యక్షులు టి.మహిపాల్‌రెడ్డి, మల్లేష్‌యాదవ్, మురళీ, యాకన్న, కృష్ణాకర్, విజయ్, ప్రశాంత్ ఆశ్రమ నిర్వాహకులు నగేష్‌లు పాల్గొన్నారు.



ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ

పరకాల టౌన్ , జనవరి 4, మనంన్యూస్ : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని యంఆర్‌రెడ్డి డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీకాంత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు కళాశాలల విద్యను అభ్యసించే విధ్యార్ధులు పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లను వెంటనే రిలీజ్ చేయాలని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారంలో అందజేయాలని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఖాళీ ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని అన్నారు. విద్యార్ధుల సమస్యల పరీస్కారానికి సహాసభలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ టీచర్స్ కాలెండర్ ఆవిష్కరణ

కొత్తగూడ,మనం న్యూస్ఃఆదివాసీ టీచర్స్ అసోసియోషన్ మండల శాఖ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.స్థానిక ఆశ్రమ పాఠశాల సమావేశపు మందిరంలో గురువారం వారు ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సువర్ణపాక పాపారావు,ఈసం సురేందర్‌రావు,వాసం పాపయ్య,డి పాపయ్య,భూర్క రాకేష్,ఈసం విజయ్,టి వెంకటేశ్వర్లు, రమేష్,లక్ష్మయ్య తదితరులు పాల్గోన్నారు.

ఎన్ఆర్ఐ టిఆర్ఎస్ సెల్ అధికారప్రతినిధి జన్మదినవేడుకలు

దుగ్గొండి, జనవరి 4, మనం న్యూస్ : యన్ఆర్ఐ టిఆర్‌యస్ సెల్ అధికారప్రతినిధి శానబోయిన. రాజ్‌కుమార్ జన్మదినవేడుకలను గురువారం మండలంకేంద్రంతో పాటు తిమ్మంపేట,వెంకటాపురం గిర్నిబావి గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా వృద్దులకు పేదలకు పాలుపండ్లు,స్వీట్లుపంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చందన, మోడం. విధ్యాసాగర్,నర్సింహారాములు,శివ,శివాజి,రమేష్,కుమార్,మధు, శశి, అరుణ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సురేష్ ప్రభును కలిసిన ఎంపీలు

వరంగల్‌రూరల్‌జిల్లాప్రతినిధి,మనంన్యూస్; రైల్వేమంత్రి సురేష్‌ప్రభు కలిసిన ఎంపీలు మహబాద్ ఎంపీ సీతారాంనాయక్, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనీవాసరెడ్డి రైల్వే సమస్యలపై సురేష్‌ప్రభుతో చర్చించారు. మహబాద్‌లో రాప్తీసాగర్, జీటీ. కేసముద్రంలో షిర్డి, ఈస్ట్‌కోస్టు, నెక్కొండలో కొల్లాపూర్, ఇంటర్‌సిటి, డోర్నకల్‌లో ఈస్ట్‌కోస్టు, పద్మావతి హాల్టింగ్ ఇవ్వాలని వినతిపత్రం ఇచ్చారు.



రైల్వే మంత్రికి వినతిపత్రం ఇస్తున్న ఎంపీలు

జయశంకర్

లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

వెంకటాపురం(నూగూరు), జనవరి 4, మనం న్యూస్ : లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని, ఏజెన్సీ ధృవీకరణ పత్రాలు రద్దు చేయాలని కోరుతూ ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. స్థానిక ఆర్ అండ్ బీ అతిథిగృహం నుంచి ఆదివాసీలంతా మూకుమ్మడిగా జెండాలు పట్టుకొని తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జేఏసీ అధ్యక్షుడు యాలం సాయి, ఆదివాసీ నాయకులు పూనెం రామచందర్, పూనెం సాయిలు మాట్లాడారు. రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్డ్‌లో ఆదివాసీలకు ఏజెన్సీ ప్రాంతంలో పూర్తి హక్కులు ఉన్నప్పటికీ పాలక ప్రభుత్వాలు వారి రక్షణకు ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకు ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆదివాసీల హక్కులు కాపాడాలంటూ నినాదాలు చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున ఆదివాసీలు పాల్గొన్నారు.

దీపం పథకం లబ్ధిదారులకు గ్యాస్ కిట్ల అందజేత

మహదేవ్‌పూర్, జనవరి 4, మనం న్యూస్: మహదేవ్‌పూర్ మండల పరిధిలోని బొమ్మాపూర్ గ్రామాని చెందిన దీపం పథకం లబ్ధిదారులకు గురువారం గ్యాస్ కిట్‌లను అందజేశారు.ఈ కార్యక్ర మంలో ఎంపిటీసి బండం పుష్పలత, అడాక్ జిసిసి హెచ్‌పి గ్యాస్ మేనేజర్ నాగేంద్రబాబు తదితరులున్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా రమాదేవి


రమాదేవిని సన్మానిస్తున్న స్వేరో సభ్యులు

ఏటూరునాగారం, జనవరి 4, మనం న్యూస్: సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వ హించారు. స్వేరో జయశంకర్ జిల్లా నాయకుడు కొయ్యడ మల్యాయ్య ఆద్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగాయి. ఈ సందర్భంగా పావిత్రిభాయి పూలే స్ఫూర్తిగా ఆ పాఠశాలలో సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న పర్వతాల రమాదేవిని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక చేసి సన్మానించారు. ఆమె జన్మ దినం పురస్కరించుకుని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా రమాదేవికి ఆవార్డు రావడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరో సభ్యులు రాజన్న, ఉమాదేవి, సుభాస్, వెంకటేశ్వర్లు, ప్రమీల, స్వప్న, సుదీర్, సూర్యనారాయణ, అనురాధ, రవికుమార్, కుమార స్వామి, పబ్బు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అఖిల పక్షాన్ని ఢిల్లీకి వెంటనే పంపాలి

గోవింద రావుపేట, జనవరి 4, మనం న్యూస్ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షుడు కల్లెపెల్లి రమేష్ ఆధ్వర్యంలో మంద కృష్ణ మాదిగ అమరణ దీక్షకు మద్దతుగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా గురువారం నాడు గోపిదాసు ఏడుకొండలు మాదిగ దీక్షాదారులకు పూల మాలలు వేసి సంఘీభావం తెలిపారు. తదానంతరం ఎమ్మార్పీఎశ్ నాయకులు కల్లెపెల్లి రమేష్ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ కొరకు మంద కృష్ణ మాదిగ గత ఇరవై నాలుగు సంవత్సరాలుగా పోరాటాలు చేస్తుంటే మా సమస్యలు పరిష్కరించే నాదుడే లేడని అన్నారు. శాంతియుతంగా నిరసనలు చేస్తుంటే అక్రమంగా అరెస్ట్ చేయడం ఈ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం అని విమర్శించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, వెంటనే అఖిల పక్షాన్ని ఢిల్లీకి పంపి ఎస్సీ ఎసిబిసి విభజనకు సహకరించే వరకు మా ఉద్యమం ఆగదని తెలిపారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం గద్దె నెక్కే ముందు మా ప్రభుత్వం గద్దె నెక్కే ముందు


దీక్షా దారులకు మాలలు వేస్తున్న దృశ్యం

మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే వంద రోజులలో ఎస్సీ (ఎబిసి) వర్గీకరణ చేస్తామని అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామిని మరిచిందని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాటకాలు ఆడుతున్నాయని వెంటనే అఖిల పక్షాన్ని డిల్లీకి పంపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ డివిజన్ నాయకులు నద్దునూరి మధు మాదిగ, అంబేద్కర్ యువజన సంఘం నాయకులుజన్ను శ్యాం మాదిగ, కనకం గణపతి, గోపి, ఇల్లందుల సారయ్య, నెమలి బాలకృష్ణ, బొల్లం శివరాజు, బొల్లపెల్లి మురళి, అబ్బాస్, కోగిల అజయ్, శ్రీనివాస్, అరవింద, దిలీప్, కర్ణాకర్, నరేందర్, ప్రకాష్, శ్రీను, రమేష్ పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్‌లో...

ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు మండల ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో మహదేవ్‌పూర్ మండల కేంద్రంలో చేస్తున్న ఉపవాస దీక్ష కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున కమాన్ వద్ద వంట వార్పు కార్యక్రమం చేపట్టి, ప్రధాన రహదారిపై భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ నాయకులు వమాట్లాడుతూ ఎస్సి వర్గీకరణలో భాగంగా తెలంగాణ ముఖ్యంమత్రి కెసిఆర్ ఢీల్లికి అఖిల పక్షాన్ని తీసుకవెళ్లాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఢీల్లిలో జరుగుతున్న ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టె విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండలలాధ్యక్షులు తూటిచర్ల దుర్గయ్య, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు లింగాల రామయ్య,నల్లభూగ ధర్మయ్య, కొయ్యల సత్యం, ఎంఆర్‌పిఎస్ నాయకులు అయిల్ల సమ్మయ్య తదితరులున్నారు.

దళితులను మోసం చేసిన ప్రభుత్వం


దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న నెమలి నర్సయ్య మాదిగ

గోవిందరావుపేట, జనవరి 4, మనం న్యూస్ : మండలంలోని అన్ని గ్రామాఆలలో మంద కృష్ణ మాదిగ అరెస్టుకు నిరసనగా రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా చల్వాయి గ్రామంలో రిలే నిరాహార దీక్షా దారులకు తేళ్ల హరిబాబు మాలలు వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్‌రాష్ట్ర కార్యదర్శి నెమలి నర్సయ్య మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తదానంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితులను మోసం చేశాయని దృజమెత్తారు. అరెస్టులు, జైలు జీవితాలు మంద కృష్ణ మాదిగకు కొత్త కాదని అక్రమ అరెస్టులతో మా పోరా టాలు ఆగవని అన్నారు. ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ నిమిత్తం అఖిల పక్షాన్ని ఢిల్లీకి పంపి వర్గీకరణ జరిగే వరకు ఉద్యమాలు ఆగ వని ఆయన తెలిపారు. దళితులను మోసం చేస్తే టిఆర్ఎస్ ప్రభుత్వానికి పతనం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పసులాది ముఖేష్ మాదిగ, వంగ అమృతమ్మ, గోవింద్ రాజ్ మాదిగ, సురేష్ ఏడుకొండలు, సందీప్, యాకయ్య, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

మూడో రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ ఉపవాస దీక్షలు

ములుగు, జనవరి 04, మనం న్యూస్ : మూడో రోజుకు ఎమ్మార్పీఎస్ ఉపవాస దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ దీక్షలకు ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షులు వంగ రవి మాదిగ మాట్లాడుతూ ఉప వాస దీక్షలు మాదిగల రిజర్వేషన్ పోరాటం కొరకు ఎస్సీ ఎబిసిడిల న్యాయమైన డిమాండ్ సంఘం తరపున పూర్తి మద్దతు ఇస్తున్నామన్నారు. న్యాయమైన డిమాండ్ కోసం శాంతియుత ఉద్యమం చేస్తున్న మంద కృష్ణ మాదిగను అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని వారు డిమాండ్ చేశారు. తమతో పాటు మండల అధ్యక్షులు మండల రాజమల్లయ్య మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు నూనేటి శ్యామ్ మాదిగ, దూడబోయిన శ్రీనివాస్ మాదిగ తదితరులున్నారు.

నిరుద్యోగ యువతకు హెచ్‌ఎంలో రెండు నెలలు ఉచిత శిక్షణ

ఏటూరునాగారం, జనవరి 4, మనం న్యూస్ : ప్రథమ్ ఆరోర సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ వారి ఆద్వర్యంలో ప్రథమ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వారు ఐటిసి కంపెనీ వారి సహకారంతో జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు హోటల్ మేనేజ్‌మెంట్(హెచ్‌ఎం)లో 2 నెలలు ఉచిత శిక్షణ హైదరాబాదు నందు ఇచ్చి అనంతరం ఉద్యోగ అవకాశం కల్పించనున్నట్లు పిఏసిఈ హాస్పిటాలిటీ ట్రైనింగ్ సెంటర్ హైదరాబాదు సెంటర్ హెడ్ ఎన్.శ్రావన్‌కుమార్,స్టేట్ హెడ్ హనుమంతులు గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఉచిత శిక్షణతోపాటు ఉచితంగ భోజనం, వసతి, యూనిఫాం, ఒక జత షూ, స్టడీ మెటీరియల్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అసక్తిగల యువతీ, యువకులు 10వ తరగతి పాస్‌లేదా ఫెయిల్ అయిన వారు 18 నుంచి 30 ఏళ్ల వయస్సు కలిగిన వారు అర్హులన్నారు. అసక్తిగల అభ్యర్థులు 9000049345, 7093411084 నంబర్లకు కాల్ చేసి వివరాలు తెలుసుకోవాలన్నారు.

గంగపుత్రులకు మొదటి హక్కు అని అసెంబ్లీలో కెసిఆర్ అన్న మాటలు వట్టివేనా?

మహదేవ్‌పూర్, జనవరి 4, మనం న్యూస్ : గంగపుత్రులకు మొదటి హక్కు అని అసెంబ్లీలో కెసిఆర్ అన్న మాటలు వట్టివేనా అని మహదేవ్‌పూర్ గంగపుత్ర సంక్షమ సంఘం మండల అధ్యక్షుడు నాగుల ధర్మయ్య, ప్రధాన కార్యదర్శి గరిగె రమేష్ అన్నారు. గురువారం వారు మనం న్యూస్‌తో ప్రత్యేకంగా మాట్లాడుతూ మహదేవ్‌పూర్ సాంప్రదాయ గంగపుత్ర మత్సకారులైనా తమకు స్థానిక సొసైటీలో సభ్యుత్వ లేకపోవడం అత్యంత దారుణం అని, మత్స్యశాఖ అధికారులు కుమ్మకై గంగపుత్రలకు సొసైటీలో చోటు లేకుండా చేసి తమకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపంచారు. గత పది ఏళ్లుగా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను అందుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా మహదేవ్‌పూర్ గ్రామంలోని చెరువులు కుంటలలో, గోదావరి నదిలోని మత్స్య సంపదపై ఆధారపడి పొందుతున్నా మని, గ్రామంలో సుమురు 60 కుటుంబాలు చేపల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయని, పూర్వం నుంచి మంథని మత్స్య పారిశ్రామిక సహకార సొసైటీలో సభ్యులుగా కొసాగుతూ వస్తున్నా మని, అయితే తమకు మంథని దూరా భారం కావడంతో మంథని మత్స్య పారిశ్రామిక సహకార సొసైటీ నుంచి విడిపొయి తమ గ్రామం పేరిట మహదేవ్‌పూర్ స్థానిక మత్స్య పారిశ్రామిక సహకార సొసైటీని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి నిరణయించుకున్నామని వివరించారు. ఈ నేపథ్యంలోనే 2000 సం॥లో కరీంనగర్ మత్స్యశాఖ అధికారికి మహదేవ్‌పూర్ మత్స్య పరిశ్రమ నూతన సొసైటీ ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందించడం జరిగిందని తెలిపారు. అయితే ఈ నూతన సొసైటీలో ఎంత మంది సభ్యులుగా ఉండాలనే దానిపై అంతర్గత దగాదాలతో తీవ్ర జాప్యం వాటిల్లిందన్నారు. ఈ క్రమంలోనే స్థానిక ముదిరాజ్‌లు తమకు మత్స్య శాఖ సొసైటి కావాలని మత్స్య శాఖ అధికారులకు ధరఖాస్తు చుసుకోవడం జరిగిందని, రాజకీయ ప్రలోభా లతో 2008 సం॥లో ముదిరాజ్ లకు సొసైటీ రిజిస్ట్రేషన్ చెయించుకున్నారని తెలిపారు. అయితే ముదిరాజ్ కులస్థులకు మహదేవ్‌పూర్ మత్స్య పారిశ్రామిక సహకార సొసైటీ రిజిస్ట్రేషన్ నాడే జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ మహదేవ్‌పూర్ గంగపుత్రులకు (39 మందికి) వృత్తి పరీక్షలు నిర్వహించి తమను కూడా సభ్యులుగా చేర్చుకొనుటకు అర్హులుగా ఎంపిక చేసి లిస్ట్ సైతం ఇచ్చారని తెలిపారు. ఇప్పటికైనా వృత్తి పై ఆధారపడి జీవించే తమకు న్యాయం చేయాలని,స్థానిక స్థానిక మత్స్యపారి శ్రామిక సహకార సొసైటీలో సభ్యత్వం ఇచ్చి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు అందేలా ఉన్నాతాధికారులు చర్యలు చేపట్టాలని మహదేవ్‌పూర్ గంగపుత్ర సంక్షేమ సంఘ సభ్యులు కోరుతున్నారు.

సమాజ సేవచేసే వారికి ప్రభుత్వ ప్రోత్సహాముంటుంది : డీఆర్వో

భూపాలపల్లి, జనవరి 4, మనం న్యూస్ : సమాజ సేవ చేసే వారికి ప్రభుత్వ ప్రోత్సహకం ఉంటుందని జిల్లా రెవెన్యూ అధికారి పి.మోహన్ లాల్ అన్నారు. ఘణపూర్ మండలం ఘన్‌పూర్ ఎక్స్ రోడులో హోమ్ ఆఫ్ లవ్ సంస్థ స్థాపించి అనాథ పిల్లలకు అందిస్థున్న సేవలకు గాను క్రిస్మస్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ ఉత్సవాలను డిసెంబరు 22 న హైదరాబాద్ లో నిర్వహించడం జరిగింది. ఈ ఉత్సవాలలో సేవ చేసిన వారిని గుర్తించి అవార్డులప్రదానం జరిగింది. ఇటావల రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు నుండి ఎమినెంట్ క్రిస్టియన్ ఫర్ ది ఇయర్ 2017 అవార్డును అందదుకున్న హోమ్ ఆఫ్ లవ్ సంస్థ నిర్వహకురాలు సిస్టర్ అన్నాజాన్ గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారిని మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మోహన్ లాల్ మాట్లాడుతూ సమాజ శ్రేయాసు కోరి పమాజ సేవ చేసే వారికి తప్పకుండా ప్రభుత్వం గుర్తిస్తుందని, అనాథ,వృద్ధాశ్రమం ద్వారా అనాథ పిల్లలు వృదులకు సేవలందిస్థున్న మీకు ప్రభుత్వం గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రంతో పాటు, 50వేల రూపాయలు నగదు ఇవ్వడం అభినందనీయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ ద్రోహులైన లంబాడీలు ఎస్టీలు కాదు

ఏటూరునాగారం/తాడ్వాయి జనవరి 4: మనం న్యూస్: అడవులలో జీవిస్తున్నామని ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని పాలకులు తమ జీవితాలకు గొడ్డలి పెట్టుగా మారి లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చడాన్ని సహించ బోమని హెచ్చరించారు. ఆదివాసీ సంఘాల నాయ కులు తుడుందెబ్బ ఆధ్వర్యంలో తాడ్వాయి, ఏటూరునాగారం, జాతీయ రహదారిపై జండాలు చేతబూని భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్: కార్యాలయం ఆవరణలో టెంట్ వేశారు. ఈ విషయం తెలుసుకున్న తహసీల్దార్ తఫజల్ హుస్సేన్ తన కార్యాలయ ఆవరణ లోనిరసన కార్యక్రమం తెలిపేందుకు టెంట్ వేయడం బాగుండదని తన విదులను ఆటంక పరిచిన వారు అవుతారని టెంట్ ను వెంటనే తొలగింప చేశారు. అనంతరం ఆదివాసీ కార్య కర్తలు, నాయకలు భారీ ఎత్తున గుమిగూడి తహ సీల్దార్ కార్యాలయం ముట్టడించారు. ఈ సంద ర్భంగా పులిసె బాలకృష్ణ, మైపతి అరున్ లు మాట్లాడుతూ మైదాన ప్రాంతాల నుండి వలస



రోడ్డుపైన ర్యాలీ నిర్వహిస్తున్న ఆదివాసీలు

వచ్చిన లంబాడీలను ఎస్టీలలో కలిపి తమ బతుక ులను నాశనం చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించక పోతే ఉద్యమం మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రం వరకు ఆపై నుండి రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

పూర్తిగా ఉద్యోగాలు, ఉపాది, విద్య వైద్య రంగాలలో తమకు రావలసిన అన్ని సదుపాయాలను లంబాడీలు అనుబవిస్తూ తమకు అన్యాయం చేస్తున్నారని ద్వజమెత్తారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్‌కు సమర్పించారు. తప్పకుండా మీ సమస్యలను ప్రభు త్వం దృష్టికి తీసుకెల్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇర్ప అనిల్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

ఏటూరునాగారంలో ...

ఆదివాసీలకు పాలక పక్షలం అన్యాయం చేస్తే సహించేది లేదని ప్రాణాలు సైతం లెక్క చేయ కుండా తమ హక్కులను కాపాడుకుంటామని తుడుందెబ్బ, విద్యార్థి సంఘం రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులు హెచ్చరించారు. ఏటూరునాగారంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట తుడుందెబ్బ రాష్ట్ర నాయకుల వట్టం ఉపేందర్, మల్లెల రాంబాబు, జిల్లా నాయకులు అర్రెం నారాయణ, చింత కృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైటాయించి దర్నా చేశారు. చేసేదిమిలేక ఆధికారులు విస్తు పోయారు. తమ డిమాండ్లను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకపోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామప్ప భూమి కౌలు రూ. 44 వేలు



రామప్ప భూమి వేలం పాటలో పాల్గొన్న అధికారులు, రైతులు

వెంకటాపూర్, జనవరి 04, మనం న్యూస్ : ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రామప్ప దేవస్థానం పరిధిలో భూములు ఉండ టం వల్ల ప్రతి సంవత్సరం రామప్ప భూములకు బహిరంగ వేలం పాట జరుగుతుంది. ఈ వేలం పాట గురువారం రోజున ఉదయం 11 గంటలకు తహసీల్దార్ కార్యాలయం లో జరిగిందని ఇఓ చిందం శ్రీనివాస్, గుడి ఇన్స్ పెక్టర్ బేల్ సింగ్ అన్నారు. వారు మాట్లాడుతూ పాలంపేట పరిధిలో గార్ల గడ్డ భూమి 2 ఎకరాల 11 గుంటలు బహిరంగ వేలం పాటకు వచ్చిన ఆదాయం రూ. 44 వేలు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజ కుమారి, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించిన రాష్ట్ర బృందం

వెంకటాపురం(నూగూరు), జనవరి 4, మనం న్యూస్ : విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో నిరంతర సమగ్ర మూల్యాంకనం, నిరంతర అభ్యాసన, అభివృద్ధి కార్యక్రమాల తీరుపై రాష్ట్ర పరిశీలకులు మధు సూధన్ రావు, పీజే వివేకానందలు పరిశీలించారు. గురువారం మండల పరిధి లోని వెంకటాపురం ఉన్నత పాఠశాల, ప్రాధమిక పాఠశాల, ఒంటిమామిడి, మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల పాఠశాలల విద్యార్థుల పురోగతిని పరిశీ లించారు. పాఠశాలల్లో విద్యార్థులు వ్రాసిన అంశాలను, విద్యార్థులు వ్రాసిన పత్రాల వివరాలకు సంబంధించిన నివేదికలను పరిశీలించారు. ప్రభుత్వ పథకా లను విద్యార్థులకు బోధించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వీరభద్రం, రాంబాబు, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలే పురస్కారం పొందిన రాజ్‌మహ్మద్

చిట్యాల, జనవరి 4, మనం న్యూస్ : భారతదేశంలో ప్రథమ మహిళ ఉపా ధ్యాయురాలు స్త్రీ విద్యా వ్యాప్తికి కృషిచేసిన సామాజిక సేవకురాలు స్వర్గీయ సావిత్రిభాయి పూలె జయంతిని పురస్కరించుకుని పూలె ప్రజా సంక్షేమసంఘం ఆద్వర్యంలో పూలె 187 వ జయంతి ఉత్సవాలను బుదవారం హన్మకొండలోని అంబెద్కర్ భవన్‌లో నిర్వహించి తెలంగాణరాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాలలో సేవలందించిన 187 మందికి మెమోంటోలు,శాలువ ప్రశంసపత్రములు అంద జేశారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలో కాకతీయహైస్కూల్‌ను స్థాపించి గత 28 ఏళ్లుగా విద్యావ్యాప్తికి కృషిచేస్తున్న పాఠవాల కరస్పాండెంట్ రాజ్‌మహ్మద్ ను ఎంపికచేసి సావిత్రిభాయిపూలె ప్రజాసంక్షేమ సంఘం అధ్యక్షుడు వేమూరి వెంకటేశ్వర్‌రావు రాజ్‌మహ్మద్‌ను మెమొంటో శాలువ ప్రశంసాపత్రముతో సత్కరించారు.అనంతరం రాజ్‌మహ్మద్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడంపట్ల చాలాసంతోషంగా వుందని దీంతో అదనంగా నాపై బాధ్యత పెరిగిందని తెలిపారు.

మృతురాలి భౌతిక దేహానికి నివాళులర్పించిన సీతక్క

గోవింద రావుపేట, జనవరి 4, మనం న్యూస్ : మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన పావడాకుల మల్లక్క అనారోగ్యంతో మరణించగా గురువారం నాడు ములుగు మాజీ ఎమ్మెల్యే దనసరి అనసూయ(సీతక్క) మృతురాలి పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. తదానంతరం ఆమె కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట నల్లెల్ల కుమారస్వామి , కాంగ్రెస్ పార్టీ నాయకులు , ఆమె అనుచరగణం తదితరులు ఉన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు

వాజేడు, జనవరి 4, మనం న్యూస్ : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగి స్తాయని స్తానిక ఎస్ఐ కె. శివప్రసాద్ అన్నారు. గురువారం మండల పరిదిలోని పేరూరులో మకర సంక్రాంతి పండువను పురస్కరించుకుని మండల స్థాయి క్రికెట్ పోటీలను స్తానికి టైటాన్ యూత్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ క్రీడలు శారీర దారుఢ్యానికి దోహద పడుతా యని, చదువుతో పాటు క్రీడలలో కూడ యువత ముందుండాలని సూచించారు. అంతే కాకుండా క్రీడల వల్ల స్నేహ బావం పెరుగుతుందని అన్నారు. ఈ టోర్నీలో ఏటూరునాగార,ం వాజేడు, వెంకటాపురం మండలాల నుండి 32 టీమ్‌లు పోటీపడనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. టోర్నీలో గెలుపొందిన వారికి ప్రతమ బహుమతిగా రూ. 15వేలతో పాటు షీల్డు, ద్వితీయ బహుమతి రూ. 8వేలతో పాటు షీల్డు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో జడ్‌పిటిసి సోమిడి ధనలక్ష్మి, స్తానిక సర్పంచ్ స్వరూప, క్రీడాకారులు, టైటాన్ యూత్ అధ్యక్షుడు కె.నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కార్మికుల బిల్ట్ నిరాహార దీక్షలు



నిరాహార దీక్ష చేస్తున్న బిల్ట్ కార్మికులు

మంగపేట, జనవరి 4, మనం న్యూస్ : ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏకైక బారీ పరిశ్రమ అయి కమలాపురం బిల్ట్ పరిశ్రమ మూతపడి దాదాపు 3 సంవ త్సరాలు కావస్తున్నప్పటికి ఇటు యాజమాన్యం, అటు ప్రభుత్వంలో ఎటువంటి చలనం లేనందున దీనికి నిరసనగా మలి విడత చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుదవారం నాటికి 27వ రోజుకు చేరుకుంది. కార్మికుల దీక్షా శిబిరానికి మలుగు జిల్లా సాదన సమితి అద్యక్షుడు ముంజాల బిక్షపతి చేరుకుని కార్మికులు చేస్తున్న దీక్షకు సంఘీ భావం తెలిపారు. కంపినీ పునః ప్రారంభమయ్యే వరకు ఆందోళన లు ఆపివేయవద్దని మరిన్ని ఉద్యమాలు చేపట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నా మన్నారు. యాజమాన్యం మెడలు వంచి కంపెనీ ప్రారంభించి కార్మికులను ఆదుకోవాలని అన్నారు. ప్రత్యక్ష, పరోక్షంగా కంపెనీపై ఆదారపడ్డ వారంతా రోడ్డున పడి ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వాలు పట్టించుకోకుండా చోద్య చూస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కురేందు విజయ్ చందర్, సాదన సమితి కార్యదర్శి తలగాని జగన్‌గౌడ్ మండల నాయకులు బిల్ట్ కార్మి కులు, వారి కుటుంబాలు పాల్గొన్నారు.

జయశంకర్

గుడుంబా నిర్మూలనకు అందరూ సహకరించాలి

వెంకటాపురం(నూగూరు), జనవరి 4, మనం న్యూస్ : గుడుంబా నిర్మూల నకు అందరూ సహకరించాలని ఎంపీపీ ఎట్టి ఝాన్సీలక్ష్మీభాయి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గతంలో గుడుంబా విక్రయించిన పలువురు విక్రేతలకు పునరావాస పథకంలో భాగంగా నాలుగు ఆటోలు, ఇద్దరు వ్యక్తులకు మేకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుడుంబా వల్ల అనేక మంది జీవితాలు నాశనం అయ్యాయన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం గుడుంబా రహిత రాష్ట్రంగా తెలంగాణాను నిలిపేందుకు అనేక కార్యక్రమాలను రూపొందించటం జరిగిందన్నారు. మండల పరిధిలోని వాడగూడెం గ్రామానికి చెందిన ఇద్దరికి మేక పిల్లలను, వెంకటాపురం గ్రామానికి చెందిన నలుగురికి ఆటోలను పంపిణీ చేయడం జరిగిందన్నారు.

ప్రభుత్వ వైద్యంతో అందరూ ఆరోగ్యంగా ఎదగాలి

తాడ్వాయి, జనవరి 4, మనం న్యూస్ : మండలంలోని కాటా పురం గ్రామ పంచాయతీ ఆవరణలో రోగులకు వైద్యపరీక్షలు గురు వారం నిర్వహించారు. సర్పంచ్ పులి నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు అనారోగ్యాల బారిన పడితే ప్రతి బుధ, గురువారాలు గ్రామ పంచాయతీ ఆవరణ లో వైద్య శిబిరాలను నిర్వహిస్తారని తెలపారు. ఎలాంటి వ్యాధులు కలిగిన పరీక్ష లు నిర్వ హించుకుని తగిన మందులను తీసుకోవలసిందిగా కోరారు. ఈ కార్య క్రమంలో హెల్త్ అసిస్టెంట్ మొగిలిపెల్లి ముత్తయ్య, స్టాప్ నర్సు, ఏఎన్ఎం గంగా, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మృతదేహాన్ని సందర్శించిన సీతక్క

ములుగు రూరల్, జనవరి 4, మనం న్యూస్ : మండలంలోని స ర్వాపూర్ గ్రామానికి చెందిన జైకాడి లక్ష్మీనర్సయ్య(65) మృతి చెందగా మృత దేహాన్ని ములుగు మాజీ ఎమ్మెల్యే సీతక్క లక్ష్మి నర్సయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళ్ళుర్పించారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం ధీమాగా ఉండాలనిడిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నల్లెల్ల కుమారస్వామి, పల్లె జయపాల్ రెడ్డి,సర్పంచ్ అల్లం బుచ్చయ్య, తిరుపతి, పూర్ణచందర్, చదువు రాంరెడ్డి, ఆకిపెల్లి చంద్రమౌళి, తుపాకుల ప్రభాకర్, బొమ్మకంటి రమేష్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

మహారాష్ట్ర సీఎం దిష్టిబొమ్మ దహనం



భూపాలపల్లి, జనవరి 4, మనం న్యూస్ : భూపాల పల్లిజయశంకర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్వర్యంలో మహారాష్ట్రలోని భీంకోరే గావ్‌లో దళితులపై జరుగు తున్నదాడులకు నిరసనగా గురువారం నాడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ సెల్ అద్యక్షులు దండు రమేష్ మాట్లాడుతూ మహారాష్ట్రలో భీం కొరేగావ్‌లో ప్రతి సంవ త్సరం జనవరి 1న మహార్ విజయ్ దివాస్ జరుపుకుంటున్నారన్నారు. 200 ఏళ్ల క్రితం మహార్ వీరులకు, మరాఠ పీస్వాలకు (అగ్రవర్ణాలకు) మధ్య యుద్ధం జరుగగా కొంత మంది మహార్ సైనికులు చనిపోయార న్నారు. వారి త్యాగాలను స్మరించుకోవటం కోసం దళిత బహుజనులు ఈ మహార్ విజయ దివాస్ జరుపుకోవడం జరుగుతుందన్నారు.ఈ తరుణంలో ఆరెస్సెస్ గుండాలు దళితులపైన దాడులు చేయడం సరైది కాదన్నారు. కేంద్రంలో బిజేపి ప్రభుత్వం ఏర్పాటు అయనప్పటి నుండి ఏదో ఒక రూపం లో ఏదో ఒక చోట దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నా యన్నారు. ఈ దాడులకు నిరసనగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టి బొమ్మ దాహనం చేయడం జరుగుతుందన్నారు. ఇక ఈ విధమైన దాడులకు పాల్పడితే కేంద్ర ప్రభుత్వనికి దళితులు తగిన బుద్ది చెప్ప డం జరుగుతుందని, దాడులకు ప్రతి దాడులు తప్పవని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అద్యక్షులు జనగాం మల్లేష్, కౌన్సిలర్ దార పూలమ్మ, నాయకులు ఇస్లావత్ దేవన్, దుర్గం బిక్షపతి, కూనమళ జానీ, బట్టు కర్ణాకర్,గోనే సమ్మయ్య, వివిధ మండలాల అద్యక్షులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

బయ్యారం, మనం న్యూస్ : మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జయశ్రీ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా కొనసాగింది. మండలంలోని పలు గ్రామాల్లో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నప్పటికి ఈ సమావేశంలో ప్రధాన సమస్యలు సభ దృష్టికి రాకపోవటం గమనార్హం. గత సమావేశంలో సభ దృష్టికి తెచ్చిన డిజిటల్ పహానీలు, ఏజెన్సీ సర్టిఫికెట్ల జారీపై ఈ సమావేశంలో సైతం సభ్యులు తహసీల్దార్‌ను ప్రశ్నించారు. సమావేశంలో సభ్యులు అడిగిన పలు ప్రశ్నాలు పరిశీలనలోఉన్నాయని 125 ఏజెన్సీ సర్టిఫికెట్లు, 2076 డిజిటల్ పహానీలు ఇచ్చామని ఈ విషయంపై పూర్తి నివేదిక తయారు చేస్తున్నామని వారు వివరించారు. అదే విధంగా ఎంపీటీసీ గోపాల్ ఏఓ కిషోర్‌బాబు నల్లపట్టాలు, పైపుల గురించి అడుగగా ప్రభుత్వం నుండి రాలేదని తెలిపారు. జడ్పీటీసీ గౌని ఐలయ్య విద్యుత్ అధికారులను వెంకట్రాంపురం బాలాజీ పేటలో మధ్యలో గల స్తంభంను తొలగించాలని కోరారు. ట్రైకర్ రుణాల మంజూరులో అనర్హులకు ఇచ్చారని తెలుపుగా గ్రామసభలో వాటిని తీర్మాణం చేసి వారికి అందించామని ఎంపీడీఓ చంద్రశేఖర్‌రావు సమాధానం ఇచ్చారు. వాటర్ ట్యాంకులు మండలానికి 59 మంజూరుకాగా 19 మాత్రమే నిర్మాణం జరుగుతున్నాయని మిగితావి ఎందుకు జరుగటం లేదని ప్రశ్నించగా వాటిని నిర్మించేందుకు త్వరలో పూర్తి చేస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ శ్రీజా తెలిపారు. ఈ సమావేశంలో పంచాయితీరాజ్, విద్యుత్‌శాఖ ఏఈ రాజశేఖర్,సతీష్, జైపాల్‌రెడ్డి, మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

నిరంతర విద్యుత్‌తో రైతుల జీవితాల్లో వెలుగులు

చిన్నగూడూరు, జనవరి 4, మనం న్యూస్ : స్థానిక మండల కేంద్రంలోని టిఆర్ఎస్ మండల పార్టీ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఆ పార్టీ మండల అధ్యక్షుడు వల్లూరి కృష్ణారెడ్డి మాట్లాడుతు రైతులకు నిరంతర విద్యుత్ ఇవ్వడంతో వారి జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. గురువారం స్థానిక మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమా వేశంలో కృష్ణారెడ్డి మాట్లాడుతు రాష్ట్రంలో రైతులకు 24 గంటల పాటు ఉచి తంగా నాణ్యమైన విద్యుత్ అందిండం చారిత్రాత్మక నిర్ణయం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని వారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గారు రైతు బిడ్డగా రైతుల కష్టాలను ప్రత్యక్షంగా చవిచూసిన మహనేత రైతులను సంక్షేమం కోసం అనేక పథకాలకు శ్రీకారం చుడుతున్నారన్నారు. డోర్నకల్ నియోజక వర్గంలో ఎస్ఆర్ఎస్‌పి కాలువకు రూ.60 కోట్లు మంజూరైయ్యాయన్నారు. ఏడాదిలోపే ఎస్ఆర్ఎస్‌పి కాలువలు పూర్తి చెసి కాళేశ్వరం నుండి కాలువల ద్వారా అన్ని చెరువులను నింపుతామని వారన్నారు.అనంతరం కెసిఆర్ చిత్ర పటానికి క్షీరాభిశేకం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శులు మూల మురళీధర్ రెడ్డి నూకల గంగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు దారాసింగ్,జాగృతి డోర్నకల్ నియోజక వర్గ బాద్యులు, గందసిరివేణు, వెంకన్న, మన్నె చెన్నయ్య, మురళి, వారస్వామి, ఉప్పలయ్య, మంగ్యానాయక్, బీసుమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

ప్రజా సమస్యలపై టీమాస్ సర్వే

మహబూబాబాద్ అగ్రికల్చర్, మనం న్యూస్ : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గుండ్లకుంట కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై టీమాస్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా టీమాస్ స్టీరింగ్ కమిటీ సభ్యురాలు గాడిపెల్లి ప్రమీళా మాట్లాడుతూ కాలనీలలో డ్రైనేజీ, మంచినీటి సమస్యలు ఉన్నాయని అన్నారు. అర్హులైన వారికి డబుల్‌బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని అన్నారు. సమస్యలపై సర్వేలు నిర్వహించి ఈ నెల 12వ తేదీన మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం గుండ్లకుంట కాలనీ టీమాస్ చైర్మెన్‌గా కందుకూరి జాన్, కన్వీనర్‌గా బొల్లంపల్లి సర్వయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జయమ్మ, యాకయ్య, మౌలానా, దుడ్డెల వెంకన్న, సురాంబా, వెంకన్న, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

లంబాడిలకు ఎస్‌టి ధ్రువీకరణ పత్రాలు ఇవ్వరాదని వినతి



కొత్తగూడ, మనం న్యూస్ : చట్ట బద్దత లేని లంబాడీలకు ఎస్‌టి ధృవీకరణ పత్రాలు ఇక నుండి ఇవ్వరాదని తుడుందెబ్బ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ ఉప్పలయ్యకు వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అలూరి రాజు,కంగాల నాగేశ్వర్‌రావు, ఎంజీవ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు

గార్ల, జనవరి 4, మనం న్యూస్ : గార్ల మండల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా మేళ్ళచెరువు వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వర్‌రావు ఒ ప్రకటనలో తెలిపారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన గ్రామీణ వైద్యుల సమావేశంలో మండల నూతన కమిటీ కార్యవర్గాని ఎన్నుకున్నారు. గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మండల కార్యదర్శిగా పగడాల రామారావు, సహయ కార్యదర్శిగా కామిని శ్రీనివాస్, కోశాధికారిగా అమరాజు ఉపేందర్‌తో పాటు మరో ఐదుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.

ఎస్‌బీఐ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరణ

పెద్దవంగర, మనం న్యూస్ : మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా సమీపంలో గల ఎస్‌బీఐ మేనేజర్‌గా రాజ్‌కిరణ్ గురువారం బాధ్యతలు స్వీక రించారు. ఈయన ఇంతకు ముందు సిరిసిల్లా జిల్లాలో విధులు నిర్వర్తించా రు. ఇంతకు ముందు పెద్దవంగరలో మేనేజర్‌గా పనిచేసిన సంతోష్‌కుమార్ బదిలీపై ఏటూర్‌నాగారం ఎస్‌బీఐ శాఖకు బదిలీ అయ్యారు. అనంతరం రాజ్‌కిరణ్ మాట్లాడుతూ ప్రజలకు సులభమైన రీతిలో సేవలందిస్తామన్నారు. బ్యాంకు అధికార్లు సురేందర్, వేణు, సిబ్బంది రవీందర్, వెంకట్, స్థానిక ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

మీషన్ భగీరథ పనుల్లో ధ్వంసమైన ఇల్లు

మహబూబాబాద్ క్రైం, మనం న్యూస్ : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని హన్‌మాన్ టెంపుల్ సమీపంలో జరుగుతున్న మిషన్ భగీరథ పనుల్లో బాగంగా బండరాళ్లను బ్లాస్టింగ్ చేస్తున్న క్రమంలో పక్కన ఉన్న తాతాభట్ల కృష్ణమూర్తి ఇల్లు పాక్షికంగా దెబ్బతిన్నది. అదే విధంగా చుట్టూ పక్కల ఇండ్లలో కరెంట్ వైర్లు తెగిపోయి ఇండ్లలోని ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. స్థానికులు మాట్లాడుతూ పనులు జరుగుతున్నప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోకుండా పనులను చేస్తున్నారని అధికారులు ప్రజలను, ప్రజల ఆస్తులను దృష్టిలో పెట్టుకుని పనులు చేయాలని కోరుతున్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ భారత్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, మనం న్యూస్ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో గురువారం వాలంటీర్లు స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌పోషయ్య మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు మనస్పూర్తిగా పాల్గొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని వ్యాధులకు దూరంగా ఉండాలని, సమాజ సేవలో తమ వంతు పాత్ర పోషించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎం.రాంబాబు, చిత్తనూరి మల్లేషం, అధ్యాపకులు యాకుబ్, గణపతిరావు, సీతారం, సుధాకర్, వెంకటేశ్వర్లు, రాజేందర్, పూర్ణచందర్, యాకుబ్, కృష్ణ, విద్యార్థులు బార్గవి, అశ్విని, వనజ తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న విద్యార్థులు

మహబూబాబాద్

లంబాడీలకు ఎస్టీ కుల, ఏజెన్సీ సర్టిఫికెట్లు నిలుపుదల చేయాలి



ఎమ్మార్వో రమేష్‌కు వినతి పత్రం అందిస్తున్న నాయకులు

గార్ల, జనవరి 4, మనం న్యూస్ : లంబాడీలకు ఎస్టీ, ఏజెన్సీ సర్టిఫికెట్లు నిలుపుదల చేయాలని కోరుతూ ఆదివాసి హక్కుల పోరాట సమితి, తుడుందెబ్బ ఆధ్వర్యంలో శాంతి యతంగా గురువారం స్థానిక నెహ్రూసెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా బయల్దేరి యంఆర్ఓ రమేష్‌కు వినతి పత్రం అందించారు. అనంతరం ఆయా సంఘ నాయకులు మాట్లాడుతూ చట్ట బద్దత లేని లంబా డీలకు ఎస్టీ ధృవ పత్రాలు నిలుపుదల చేయాలని, లంబాడీలకు ఇప్పటి వరకు జారీ చేసిన ఎస్టీ కుల, ఏజెన్సీ సర్టిఫికెట్లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగానికి విరుద్ధంగా లంబాడీలు ఎలాంటి నోటీసులు లేకుండ ఎస్టీ జాబితాలోకి వచ్చి తాము కూడా ఎస్టీలమేనని చెప్పుకుంటు ఆదివాసీయుల రిజర్వేషన్లను అన్ని రంగాల్లో అక్రమంగా దోచుకుంటున్నారని లంబాడీను తక్షణమే ఎస్టీ జాబితా నుంచి తొలగించాలను వారు కోరారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో ఆదివాసి విద్యార్థి సంఘం నాయకులు నర్సింహారావు, ఈసం కోటేశ్వ రావు, ఆదివాసి మహిళా సంఘం నాయకులు సిద్ద బోయిన నాగరత్నం, గుమ్మడి కుమారి, తుడుందెబ్బ నాయకులు తాటి సమ్మయ్య, కబ్బాకుల భద్రయ్య, ఎర్రయ్య, వీరస్వామి, బుచ్చిరాములు ఆదివాసి విద్యార్థులు పాల్గొన్నారు.

హరీశ్‌రావు బహిరంగ సభను విజయవంతం చేయాలి

కురవి, మనం న్యూస్ : 12న జరుగనున్న తెలంగాణ రాష్ట్ర భారీ నీటి పారుదలశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంపీపీ బజ్జూరి ఉమా, జడ్పీటీసీ కొంతం కవిత, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు తోట లాలయ్యలు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ కురవి దేవస్థాన అభివృద్ధి, నియోజకవర్గ అభివృద్ధి కోసం 500 కోట్ల నిధులు మంజూరు చేయగా ఆ పనులను, ఎస్సారెస్పీ పునర్జీవ డీజీఎం-48 ఆధునీకరణ, కాల్వల లైనింగ్‌ల పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. అనంతరం నాగేంద్రస్వామి గుడి ప్రాంగాణంలో మధ్యాహ్నం 1 గంటకు జరిగే బహిరంగ సభకు టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ శంకుస్థాపన కార్యక్రమాలకు మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, అల్లోల ఇంద్రాకరణ్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గ శాసన సభ్యులు డీఎస్ రెడ్యానాయక్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ నాయకులు అధికార ప్రతినిధి బజ్జూరి పిచ్చిరెడ్డి, కొంతం విజయ్, బండి యతిరాజ్, నల్ల ఉపేందర్, ఆలయ చైర్మెన్ రాజు నాయక్, రైతు సమన్వయ మండల కోఆర్డినేటర్ ముండ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ కేసులో కోర్టుకు హాజరైన ఉద్యమకారులు

మహబూబాబాద్ అగ్రికల్చర్, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఉద్యమం సందర్భంలో జిల్లా కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం కాలబెట్టిన కేసులో, నల్లరంగు పూసిన సంఘటనలో కేసులు నమోదు అయ్యాయి. గురువారం మహబూబాబాద్ మున్సిఫ్ కోర్టులో జేఏసీ జిల్లా చైర్మెన్ డాక్టర్ డోలి సత్యనారాయణ, జిల్లా కోఆర్డినేటర్ పిల్లి సుధాకర్, వార్డు కౌన్సిలర్ ఎండి ఫరీద్, మైనార్టీ నాయకులు ఎండి వాహెద్‌లు న్యాయవాదులు మామిడాల సత్యనారాయణ, తుంపిళ్ళ శ్రీనివాస్‌ల సమక్షంలో కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా డోలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తెలంగాణ ఉద్యమ కేసులను ఎత్తివేసి ఉద్యమకారులకు తగిన గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఛత్తీష్‌ఘడ్ తరహాలో ఉద్యమకారులకు జీవనభృతి కల్పించాలని ఆయన కోరారు.

ఆత్మహత్యలు లేని తెలంగాణ కావాలి

- రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి
- ఇంటికొక ఉద్యోగం వట్టిమాటేనా
- 24 గంటల విద్యుత్‌పై మాయమాటలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కూనంనేని

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు లేని తెలంగాణ కావాలని, ప్రభుత్వం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 24 గంటల విద్యుత్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం అని ప్రగాల్బాలు పలుకుతున్నారని, దేశంలోని 19 రాష్ట్రాల్లో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారని, మన రాష్ట్రంలో 9వేల మెగావాట్ల విద్యుత్ అవసరముండగా 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని మిగితాది ఇతర రాష్ట్రాల్లో కొనుగోలు చేస్తున్నాని తెలిపారు. విద్యుత్ ఉత్పత్తిలో లోటులో ఉన్నామని విద్యుత్‌ను 6,7 రూపాయలు పెట్టి కొనుగోలు చేస్తున్నాయని తెలిపారు. 24 గంటల కరెంట్‌పై ప్రజలను మభ్యపెట్టే మాటలు చెబుతున్నారని ఇవన్నీ వట్టి బూటకాలని ఆరోపించారు. రైతులకు 24 గంటల కరెంట్ అవసరం లేదు కేవలం పగటిపూట 7,8 గంటలు ఇస్తే సరిపోతుందని 24 గంటలు కరెంట్ ఇవ్వటం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం లేకపోలేదన్నారు. దీంతో రైతులకు నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పక్కన పెట్టి రాష్ట్రంలో తెలుగు మహాసభల పేరా, ఒక దేశ అధ్యక్షుడిగా ఇవాంక రాకనుప్రచారం చేసి ప్రజలకు మభ్యపెట్టి బ్రమలు కల్పిస్తూ ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. మీషన్ కాకతీయను పైపూతగా చేసే చేతులు దులుపుకుని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. రిడిజైన్ పేరుతో ప్రాజెక్టుల బడ్జెట్‌లను 50 కోట్లకు పెంచి కాంట్రాక్టర్లకు అప్పగించారని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇంటికో ఉద్యోగం ఏమైందని ప్రశ్నించారు. నేను తలుచుకుంటే వేయిముక్కలు అవుతావు పవన్ ఇని హెచ్చరించిన సీఎం కేసీఆర్ పవన్ కల్యాణ్‌తో భేటికావటం హాస్యాస్పదమన్నారు. పంచాయతీ ఎన్నికలను ప్రత్యక్ష ఎన్నికల నుంచి పరోక్ష ఎన్నికలుగా ఆలోచన చేయటం ప్రమాదకరమన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ఎదురీత మొదలైందని తమిళనాడులో నొటాకంటే బీజేపీకి తక్కువ శాతం పొలయ్యాయని తెలిపారు. మోదీ గెలుపు కోసం ఎంతైన దిగజారుతాడని, మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలు అవసరం లేకున్నప్పటికి అధిక జిల్లాలను ఏర్పాటు చేశారని, దానికి సరిపడ బడ్జెట్ కూడా లేదని కలెక్టర్‌ల బదిలీల ప్రక్రియ కూడా దీనికి కారణమని అన్నారు. జిల్లాలను యూనిట్‌గా తీసుకుని బడ్జెట్‌ను కేటాయించి జిల్లాలను అభివృద్ధి చేయాలని కోరారు. అత్యధికంగా వెనుకబడిన మానుకోట జిల్లాకు ప్రత్యేక ప్రణాళిక బడ్జెట్‌కేటాయించాలని డిమాండ్ చేశారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంతవరకు ఒక స్పష్టత ఇవ్వలేదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి, బి.అజయ్, నల్లు సుధాకర్‌రెడ్డి, పెరుగు కుమార్, వరిపెల్లి వెంకన్న, తోట బిక్షపతి, సురేంద్రకుమార్, కె పాండు రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్

దళితులపై దాడులను ఖండించండి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాద్

మహబూబాబాద్ అగ్రికల్చర్, మనం న్యూస్ : దళిత, గిరిజనులపై రోజురోజుకు పెరుగుతున్న దాడులను ఖండించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బానోత్ ప్రసాద్‌నాయక్, హెచ్ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యా లయంలో జరిగిన సమా వేశంలో మాట్లాడుతూ మహారాష్ట్రలోని భీమాకొరేగావ్ గ్రామంలో 3 రోజులు క్రితం ఆర్ఎస్ఎస్ నాయకులు దళితులపై దాడులు చేసిన సంఘటనను జిల్లా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. దళితులు శాంతియుతంగా నిరసన చేస్తుంటే ఆర్ఎస్ఎస్, దాని అనుబంధ సంఘాల నాయకులు, విద్రోహ శక్తులు ర్యాలీలోకి చేరి దళిత యువకులను హతమార్చి వారిపై దాడి చేశారని ఆరోపించారు. గుజరాత్ రాష్ట్రంలో గో మాంసం తింటున్న నారని దళితులను చంపేయటం హేయమైన చర్యలని అన్నారు. అదే విధంగా ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లతో పాటు ఇటీవల తెలంగాణ లోని నిజామాబాద్ లో బీజేపీ నాయకుడు ప్రవీణ్‌రెడ్డి అక్కడి దళితుల పై దాడులు చేసి వారు ఆత్మహత్య చేసే విధంగా హింసించారని అన్నారు. ఇప్పటికైన దళిత గిరిజనులపై జరుగుతున్న దాడులను ప్రభు త్వాలు అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ మూలగుండ్ల వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ భూక్య ఉమా, నూనావత్ రాధా, బాస్కర్, రామునాయక్, పెండ్యాల శ్రీనివాస్, శోభన్, నగేష్, తాటికాయల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పివైఎల్ డివిజన్ ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి

గార్ల, జనవరి 4, మనం న్యూస్ : 6న మండల కేంద్రంలోని సత్యనారాయణపురం గ్రామంలో జరిగే పివైఎల్ మహబూబాబాద్ డివిజన్ ప్రథమ మహాసభలను జయప్రధం చేయాలని పివైఎల్ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్.గణేష్ పిలుపు నిచ్చారు.గురువారం మండల పరిధిలోని గోపాలపురం, పినిరెడ్డిగూడెం, బాలాజీతండా తదితర గ్రామాలలో పివైఎల్ మహసభలను జయప్రధం చేయాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగులు 15 కోట్ల మంది ఉన్నారని అందులో తెలంగాణ రాష్ట్రంలోనే 15 లక్షల మంది నిరుద్యోగులు ఉండటం భాదాకరమని విచారం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఇంటికో ఉద్యోగమిస్తామని, ఉద్యోగాల జాతర నిర్వహిస్తామని ప్రగాల్బాలు పలికి ఆచరణలో మాత్రం గడపదాటండం లేదని ఆరోపించారు.జనవరి 6న జరిగే పివైఎల్ డివిజన్ ప్రధమ మహసభలకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్, నాగరాజు, వేణు, భాను తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

మరిపెడ, మనం న్యూస్ : పీఆర్‌టీయూ 2018 క్యాలెండర్‌ను మరిపెడ ఎంఈఓ నిరంజని, పీఆర్‌టీయూ అసోసియేషన్ అధ్యక్షులు కుడితి ఉపేందర్‌రెడ్డిలు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 2018 సంవత్సరంలో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని, ఉపాద్యాయులకు ఎలాంటి సమస్యలను ఉన్న 2018 లో పరిష్కరించుకుందామని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలపై పీఆర్‌టీయూ నిరతంరం పోరాటం చేస్తుందని ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్‌టీయూ లక్ష్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అ ధ్యక్షులు గుగలోత్ వెంకన్న, రమేష్, రవీందర్ రెడ్డి, కరునాకర్‌రెడ్డి, లింగయ్య, మహేష్‌గౌడ్, నాగేష్, నాగరాజు, యాదగిరి, వెంకన్న, రాం తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పీజీ తృతీయ సెమిస్టర్ పరీక్షలు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, మనం న్యూస్ : నలంద డిగ్రీ కళాశాలలో పీజీ తృతీయ సంవత్సరం పరీక్షలు కొన సాగుతున్నాయి. గురువారం ఎంఏ, ఎంకామ్, ఎంస్‌డబ్ల్యూల గ్రూపు లకు పరీక్షలు జరుగగా 167 మంది విద్యార్థులు 154 మంది విద్యా ర్థులు హాజరైనట్లు పరీక్షల నిర్వాహణ అధికారి వై.కృష్ణప్రసాద్ తెలిపారు.

మిషన్ భగీరథ పనులను పరిశీలించిన జేసీ



హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న జేసీ

మరిపెడ, మనం న్యూస్ : మిషన్ భగీరథ పనులను, ఎస్ఆర్ఎస్పీ పనులను పరిశీలించుటకు ఈ నెల 6వ తేదీన ముఖ్యమంత్రి పర్సనల్ సెక్రెటరీ స్మితసబర్వాల్ వస్తున్న సందర్భంగా తను వచ్చే హెలిప్యాడ్ ప్రాంతా న్ని జిల్లా జేసీ దామోదర్‌రెడ్డి, ఆర్డీఓ కృష్ణవేణిలు పరిశీలించారు. అనంతరం అబ్బాయపాలెంలోని ఎస్సారెస్పీ పనులు, భగీరథ పనులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను సారం ఇంటింటికి తాగునీరు అందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. స్మితాసబర్వలో వస్తున్న నేపధ్యంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బీ డీఈ రవీందర్‌నాయక్, భగీరథ ఏఈ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ కూలీలకు పెండింగ్ వేతనాల విడుదల

డోర్నకల్, మనం న్యూస్ : మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేసి వేతనాల కోసం నెలల తరబడి ఎదురుచూస్తున్న వారికి సంక్రాంతి పండుగకు నిధులు మంజూరయ్యాయి. డోర్నకల్ మండలంలో కోటి యాభైతొమ్మిది లక్షల నిధులు విడుదల అయ్యాయని ఏపీఓ మాధవి గురువారం వెల్లడించారు. గతంలో విడతల వారిగా వేతనాలు మంజూరైన కొంత మందికి నెలల తరబడి రాలేదని ఆమె తెలిపారు. ప్రస్తుత నిధులతో 14401 మంది కూలీలకు పెండింగ్ వేతనం అందనుందని ఆమె తెలిపారు.

లెక్చరర్ల క్యాలెండర్ ఆవిష్కరణ

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, మనం న్యూస్ : ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్టు లెక్చరర్స్ మహబూబాబాద్ జిల్లా అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి షేక్ అహ్మద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వీరేందర్, కార్యదర్శి పొక్కుల సదానందం, కాంట్రాక్టక్టు లెక్చరర్స్ అసోసియేషన్ కన్వీనర్ సురేష్, రవీందర్, రవికిరణ్, రియాజ్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వేరోస్ గ్రామ కమిటీల ఎన్నిక

నెల్లికుదురు, జనవరి 4, మనం న్యూస్ : స్వేరోస్ ఇంటర్‌నేషనల్ బలోపేతంలో భాగంగా గ్రామస్థాయిలో కమిటీల ఏర్పాటు చేస్తున్నామని అందు లో భాగంగా గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందని స్వేరోస్ ఇంటర్‌నేషనల్ మండల కమిటీ అధ్యక్షులు జెల్ల ఉపేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో బాగంగా గురువారం మండలంలోని చిన్నముప్పారం, నెల్లికుదురు పట్టణ కమిటీలను ఎన్నుకున్నట్లు తెలిపారు. చిన్నముప్పారం గ్రామ అధ్యక్షుడిగా దర్శనం యాకాంబ్రం, ఉపాద్యాక్షులుగా కడారి సంధీప్,బొల్లంపెల్లి సరిత, దర్శనం రాజు,ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్ నెల్లికుదురు టౌన్ అధ్యక్షులుగా హెచ్చు.సురేష్, ఉపాధ్యక్షులుగా యాకన్న, సంపత్,యాకన్న ప్రదాన కార్యదర్శిగా బి. యాకయ్య,సహయ కార్యదర్శిగా నరేష్, మహేందర్ తదితరులను ఎన్నిక చేసినట్లు తెలిపారు.

నేటి నుంచి క్రికెట్ టోర్నమెంట్

మరిపెడ, మనం న్యూస్ : మరిపెడ మండల ఫోటో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో నేటి నుండి 5 రోజుల పాటు 9 జిల్లాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ ఫకృద్దీన్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టే క్రీడలను డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపుడి నవీన్‌రావులచే ప్రారంభిస్తున్నట్లు, 9 జిల్లాల నుండి 16 టీంలతో క్రీడలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు భద్రునాయక్, ఫోటో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

గ్రామగ్రామన ఎమ్మార్పీఎస్ దీక్షలు

డోర్నకల్, మనం న్యూస్ : ఎస్సీ వర్గీకరణ చేయాలని డి మాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షలను గ్రామగ్రామాన నిర్వహిస్తున్నట్లు ఎంఆర్‌పీఎస్ జిల్లా నాయకుడు పుట్ట వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ దీక్షలను ఒకే చోట కాకుండా గ్రామగ్రామాన నిర్వహించి మాదిగ, మాదిగ ఉపకులాలను చైతన్యం చేసి ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమాలు చేపట్టనున్నట్లు ఆయనతెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఎస్సీ వర్గీకరణకు చొరవ తీసుకోవాలని కోరారు. నేడు మన్నెగూడెంలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయనతెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీను, వెంకన్న, బిక్షం, వెంకన్న, యాకయ్య, లచ్చయ్య, తదితరులున్నారు.

కేసముద్రంలో...

మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, విహెచ్‌పిఎస్ ఆద్వర్యంలో గురువారం స్దానిక అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా విహెచ్‌పిఎస్ జిల్లా అద్యక్షులు పోలెపాక శంకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు కంటిపూడి అరుణ్ కుమార్ మాట్లాడుతూ వెంటనే ఎమ్మార్పీఎస వ్యవస్దాపక అద్యక్షులు మందకృష్ణ మాదిగను విడుదల చేయడంతో పాటు ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.

ఉంటుందా... కూలుతుందా?

- ఇసుక అక్రమ రవాణా ఆగదా?
- అధికారుల పర్యవేక్షణ కరవు



వర్ధన్నపేట, జనవరి 4, మనంన్యూస్ః పర్వతగిరి మండలంలోని చెరువుకొమ్ము తండా ప్రైమరీ స్కూల్ ఉంటుందా...ఊడుతుందా...అనే చందంగా తయారైంది. గురువారం స్థానికుల సమాచారం మేరకు ప్రైమరీ స్కూల్ పునాదులకు అనుకుని స్థలంలో కొందరు అక్రమార్కులు ఇసుక అక్రమ రవాణా నిత్యం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అందుకు సంబంధిత రెవెన్యూ అధికారి ఎమ్మార్వో ఇటీవల కొన్ని అనివార్య కారణాలతో సస్పెండ్ అయ్యారు. ఇదే అదనుగా భావించిన కొందరు అక్రమార్కులు ఇసుక రవాణా కొనసాగిస్తున్నారు. దీనిని అడ్డుకోవాల్సిన అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ఇసుక అక్రమ రవాణాను ఆపాలని వారు కోరుతున్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

తండాబాట పట్టిన ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నెల్లికుదురు జనవరి04,మనంన్యూస్ః ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,తండాలలోని గిరిజనుల సమస్యలను తెలుసుకోవాడానికి తండబాట చేపట్టినట్లు ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు.గురువారం మండలంలోని మదన్‌తుర్తి గ్రామంలోతండబాట కార్యక్రమంలోబాగంగా జామ్లాతండ,పీన్యాతండ, హేమ్లతండా,వస్రాంతండ,లాస్యతండాల్లో పర్యటించి తండవాసుల సమస్యలుఅడిగి తెలుసు కున్నారు. విద్యార్థులు,వృద్దులు, వాకలాంగులు అందరితో మమెకమయ్యారు.ఈ సందర్భంగా వారి సమస్య





లను ఓపికతో వినిపరిష్కరిస్తానని హామి ఇచ్చారు. అనంతరం స్థానిక ఎంపిటిసి జి.శంకర్‌నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని తండావాసులనుద్దేశించి మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 71 సంవత్సరాలు గడిచిన నేటికి గ్రామీణ మారుమూల ప్రాంతాలలో కనీస వసతులు కరువయ్యాయన్నారు. తెలంగాణ ఏర్పాటు అయ్యాక తమ ప్రభుత్వ హయంలో మదన్‌తుర్తి గ్రామం, తండాలకు కలిపి రూ.2.35 కోట్లతోఅభివృద్ధి చేపట్టామని, ప్రభుత్వం పటిష్టాత్మకంగా 24 గంటల నిరంతర కరెంట్‌ను నూతన సంవత్సరం కానుకగా రైతాంగానికి విద్యుత్ అందిస్తుందని తెలిపారు. పథకాలు అమలు పరుస్తున్న ఏకైక ప్రభుత్వం కెసిఆర్ దే అన్నారు. కార్యక్రమంలో నాయకులు మార్నెని వెంకన్న గోగుల మల్లయ్య, బిక్కునాయక్, యాదగిరిరెడ్డి, యాలాద్రి,వెంకటేశ్వరరెడ్డి, యాసం రమేష్, బిక్షం,నాగారాజు,బోజ్యా,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'మనం' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపీడీవో,ఎంపీపీ

సంగెం, జనవరి 4, మనంన్యూస్ః ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిదులకు మధ్య వారధిలా నిజమైన వార్తలను, సమాచారాలను చేరవేస్తున్న 'మనం' దినపత్రిక సేవలు ఎప్పటికీ మరవలేనివని ఎంపిడిఓ భద్రునాయక్, ఎంపిపి కట్టయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో 'మనం' దినపత్రిక విలేఖరి పసునూరి భాస్కర్ ఆధ్వర్యంలో 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలకు సంబంధించి ఆయా శాఖల అధికారులకు, పార్టీలవారీగా ప్రజాప్రతినిధులకు రోజువారిగా ప్రచురించే వాస్తవమైన, నిజాలతో 'మనం' పత్రిక అతితక్కువ కాలంలోనే వెలుగులోకి వచ్చిందన్నారు. ప్రభుత్వాన్ని ప్రజల కోసం ప్రశ్నించి ఆ సమస్యలపై వాస్తవాలను తెలిపేలా 'మనం' దినపత్రిక ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. రానున్న రోజుల్లో 'మనం' దినపత్రికకు మరింత ప్రజాధరణ పెరుగుతుందని సంబంధిత ఆయా శాఖల అధికారులు వారి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీదేవి, జూనియర్ అసిస్టెంట్ శత్రుజ్ఞ, మాజీ సర్పంచ్ జన్ను కుమారస్వామి, సాక్షరభారత్ మండల కో-ఆర్డినేటర్, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



హోటల్లో సబ్సిడీ గ్యాస్

- కమీషన్ల కక్కుర్తికై పంపిణీ
- హోటల్ నిర్వాహకుల ఇష్టా రాజ్యం
- పట్టించుకోని అధికార యంత్రాంగం



పరకాల, జనవరి 4, మనంన్యూస్ : పట్టణంలోని హోటల్లో సబ్సిడీ గ్యాస్‌లతో హోటల్లు నిర్వహిస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది. అధికారులు హోటల్లపై నామమాత్రం తనిఖీలు చేస్తూ పట్టించుకోకపోవడంతో గ్యాస్ పంపిణీ నిర్వాహకులు సిబ్బంది ఇష్టా రాజ్యంతో హోటల్ల యాజ మాన్యుల వద్ద అధిక ర్లేతో సబ్సిడీ గ్యాస్‌లను పంపిణీ చేస్తూ అందినంత దోచుకుంటున్న సంఘటనలు పరకాల పట్టణంలోని ప్రధాన హోటల్లతో పాటు పట్టణ సమీపంలో ఉన్న హోటల్ల నిర్మాహ కులు సబ్సిడీ గ్యాస్‌లను అందిస్తూ జోబులు నింపుకుంటున్న వైనం ఎక్కువే రోజువారిలో ఆటోలతో సబ్సిడీ గ్యాస్‌లను గ్రామా లకు పంపిణీ చేయాల్సిన సమయంలో గ్రామాలకు వెల్లి గ్యాస్ కొనుగోలు చేసే నిర్వహకులు లేక పోవడంతో ఆ గ్యాస్‌ను ఎదేచ్ఛ గా గ్యాస్ నిర్వాహకులతో సిబ్బంది కుమ్మక్కై అధిక మొత్తంలో అమ్ముకుంటున్న తీరు విధితమే అంతే కాకుండా ఫోన్‌తో గ్యాస్ బుక్ చేస్తేనే గ్యాస్ ఇంటికి వస్తాదని మాయ మాటలు చెప్పుతూ గ్యాస్ బుక్‌చేయని హోటల్ల నిర్హాహకులకు పంపించడంలో ఆంత ర్యం లేకపోలేదు. పట్టణంలోని ఏ హోటల్లకు వెల్లి చేసిన పైన పటా రంలోన లోటారం అన్నట్టుగా ప్రజలకు కనిపించేది డొమెస్టిక్ గ్యాస్‌లే దాని ప్రక్కన సబ్సిడీ గ్యాస్‌లే ఎక్కువగా పెడుతూ హోటల్ యాజమాన్యులు సొమ్ము చేసుకుంటున్నారు. ఈ సంఘటనలు ఏ హోటల్‌కు వెల్లి చూసిన ఇట్లే కనబడుతున్నాయంటూ ప్రజలు అను కుంటున్నారు. అధికార యంత్రంగానికి అదంతా తెలిసి తనిఖీల పేరిట నెలకో వారికో వచ్చి రావడంతో అదునుగా భావించిన హోటల్ యాజమానులు సబ్సిడీ గ్యాస్‌ల పై ఎక్కువగా వంటలు చేయడం అడ్డే లేకుండా పోయింది. సబ్సిడీ గ్యాస్‌లతో హోటల్ల నిర్వాహకులు హోటల్లను నిర్వహించడం వలన సామాన్యునికి నష్టం ఎక్కువగా వాటిల్లితుంది. ప్రభుత్వం పై అదనపు భారం అవుతుంది. ఏది ఏమైతేంది గ్యాస్ పంపిణీ దారులు హోటల్ నిర్మాహకులు లబ్ది పొందితే చాలేమో అంటూ పేద ప్రజలు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికార యంత్రాంగం పట్టణంతో పాటు ఆయా గ్రామాలలోని హోటల్లు టీకొట్టులలో సబ్సిడీ గ్యాస్‌లు నిర్వహించకుండా తగు చర్యలు చేపట్టాలని వేడుకుంటున్నారు.

